# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 03, జూన్ 2026 16 పేజీలు




## సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా..

# ప్రభుత్వ పరిపాలన

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి నివాళులు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి,

కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

ఖమ్మం జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు - 2,01,163 మందికి కొత్తగా ఉచిత రేషన్

మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో రూ.303.55 కోట్ల మేర ఆదా

గృహజ్యోతి ద్వారా 2,50,204 కుటుంబాలకు ఉచిత విద్యుత్

458 స్వశక్తి భవన నిర్మాణ పనులు, 200 పరిశ్రమలకు అనుమతులు - మహిళలు, యువతకు ఆర్థిక బలోపేతం

2వ పేజీలో...

## కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2వ పేజీలో...




16వ పేజీలో...

## ఎక్సైజ్ స్టేషన్‌లోనే..

# మాయం

### పట్టుబడ్డ వాహనాలకు భద్రత ఎక్కడ..?

దొంగకే దొరికిన ఎక్సైజ్ నిర్లక్ష్యం..!

సీసీ ఫుటేజ్‌తో బయటపడిన స్టేషన్ గుట్టు..!

కేసు పెడితే 'ఇంటిగుట్టు' రట్టవుతుందా..?

స్టేషన్ చుట్టూ బెల్ట్ షాపుల బహిరంగ బజార్..!

ఎక్సైజ్ కళ్ల ముందే అక్రమ మద్యం విక్రయాలా..?

వాహనాల మిస్సింగ్‌పై అనుమానాల మేఘాలు..!

మహిళా సంఘాల ఆగ్రహం.. అధికారుల మౌనం..!

భద్రాచలం ఎక్సైజ్‌లో ఏమి జరుగుతోంది..?

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం జిల్లా ఎక్సైజ్ శాఖలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. అక్రమ గంజాయి, గుడుంబా, నకిలీ మద్యం రవాణాలపై దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్న వాహనాల భద్రతపై










16లో...

## హద్దులు దాటిన

# అవినీతి

భ్రష్టు పట్టిన దమ్మపేట రెవెన్యూ

వందలకోట్ల ఖరీదైన భూముల అక్రమ మార్పిడి

బరితెగించి మరీ పార్టేషన్లు

ఓ విఐపి అనుచరుడి పైళ్ళు సిద్ధమంటూ వార్తలు

హైవేపైని అమ్మకానికి రాచబాటలు

దొంగ మ్యుటేషన్లకు భారీ కుట్ర

రూ.6కోట్ల భూముల మ్యుటేషన్లకు సమావేశాలు

అశ్వారావుపేట/ప్రభాతవార్త



# సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

మొదటి పేజీ తరువాయి..

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4,70,591 రేషన్ కార్డుల ద్వారా 13,30,285 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద 2,45,069 మంది లబ్ధిదారులకు 14,04,752 గ్యాస్ సిలిండర్లను రూ.41 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.441 కోట్లు జమ చేశామని తెలిపారు. 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా క్రింద 3,43,997 మంది రైతులకు రూ.270.93 కోట్ల నిధులు జమ చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌లో 18,774 మంది రైతుల నుంచి 1,42,273 మెట్రిక్ టన్నుల ధాన్యం, 40,370 మంది రైతుల నుంచి 2,80,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద గత రెండున్నర సంవత్సరాలలో 8,858 మంది లబ్ధిదారులకు రూ.88.68 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో విద్యుత్, సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, మహిళా సాధికారత, ఉపాధి, క్రీడలు, పర్యాటకం రంగాల్లో వేల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.20 కోట్లతో, 12 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.110 కోట్లతో ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం రూ.15.90 కోట్ల వ్యయంతో 36 ఇంటర్ లింకింగ్ లైన్ల నిర్మాణం చేపట్టామని, 31 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో భూగర్భ కేబులింగ్ పనులు చేపట్టి ఆధునిక విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా జిల్లాలోని 2,718 ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంగా బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువుమాదారం, రఘునాథపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 28 పీఎం శ్రీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పాలేరు నియోజక ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం 1,12,442 సాధా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు.

# కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు చర్యలు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..**

కొత్తగూడెం, జూన్ 2 ప్రభాతవార్త

కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం ఆమోదం పొందేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతూ, జిల్లాకు మెరుగైన వైమానిక అనుసంధానం కల్పించేందుకు కృషి కొనసాగు తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కె టింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన లబ్దిదారులకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని, ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుందని అన్నారు. 99 రోజుల కాలంలో పెండింగ్ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవల సరళీకరణ, ఉపాధి అవకాశాల కల్పన, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్లు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పది వారాల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రైతును రాజును చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలు చేపడుతోంది. దేశంలో తొలిసారిగా రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేయడంతో పాటు, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.12,000 చొప్పున ఇప్పటివరకు జిల్లాలో 2 లక్షల 7 వేల మూడు 391 మంది రైతుల ఖాతాల్లో ఒక వెయ్యి 44 కోట్ల 39 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం నేరుగా జమ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఆయిల్ ఫామ్, కోకో సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలో మన జిల్లా ఉన్నది. జిల్లాలో 88 వేల 438 ఎకరాలలో ఆయిల్ ఫామ్, 657 ఎకరాలలో అంతర్ పంటగా కో కో సాగు లో ఉ న్నది. బిందు సేద్య పథకం కింద ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ, ఇతర రైతులకు 90 శాతం, ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సేద్య పరికరాలపై ఇప్పటి వరకు 51 వేల 226 ఎకరాలకు రాయితీని అందించామని చెప్పారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు మరియు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడినది. సీతమ్మ సాగర్ బహుళార్ధక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూ సేకరణ పూర్తి అయినదని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 875 కోట్ల రూపాయలతో 127 రహదారుల పనులు చేపట్టగా అందులో 48 పనులు పూర్తికాగా 79 పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లా సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి రవాణా సౌకర్యాల విస్తరణ లక్ష్యంగా పాండురంగాపురంసారపాక రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అలాగే కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం ఆమోదం పొందేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతూ, జిల్లాకు మెరుగైన వైమానిక అనుసంధానం కల్పించేందుకు కృషి కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రూపొందించడంలో భాగంగా రాష్ట్రంలోని పైలెట్ ప్రాజెక్టుగా కృత్రిమ మేధా (ఏఐ) ఉపయోగించే కార్యక్రమం పది పాఠశాలలలో మొదలుపెట్టాము. ఈ విద్యా సంవత్సరంలో 1 నుండి 9వ తరగతి వరకు కృత్రిమ మేధా పాఠ్యాంశంగా బోధించనున్నాము. జిల్లాలో 1323 పాఠశాలలో 59 వేల 88 మంది విద్యార్థులకు పోషకాహార మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో చౌకధరల దుకాణాల ద్వారా 9 లక్షల 59 వేల 655 మందికి లబ్ధి చేకూరుతుంది. పేదోడు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు 61 వేల 157 మెట్రిక్ టన్నుల సన్న బియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. వేసవిలో మూడు నెలకు గాను ఒకేసారి జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీకి 18 వేల 360 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం ను ముందుగానే పంపడం జరిగిందన్నారు. జిల్లాలో 71 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో 26 విద్యుత్ ఉపకేంద్రాలు, 3 కోట్ల 67 లక్షల రూపాయలతో 5 కొత్త 33 కెవి ఉపకేంద్రాలను నిర్మించి వినియోగంలోకి తీసుకువచ్చారు. 35 కోట్ల 27 లక్షల రూపాయలతో 20 ఇంటర్‌ంక్ లైన్ల పనులు చేపట్టగా, 16 లైన్లు పూర్తై వినియోగంలో ఉ న్నాయి. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే ఒక లక్షా 84 వేల 541 మంది వినియోగదారులకు 40 కోట్ల 76 లక్షల రూపాయల విద్యుత్ చార్జీలను ప్రభుత్వం చెల్లిస్తోంది. అలాగే 751 మంది నాయి బ్రాహ్మణులు, 2 వేల 218 మంది రజకులకు కలిపి 2 కోట్ల 41 లక్షల రూపాయల విద్యుత్ చార్జీలను ప్రభుత్వం భరిస్తోందన్నారు. పేద వాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష ్యంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరులో భాగంగా తొలి విడతగా జిల్లా వ్యాప్తంగా 17 వేల 988 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసాం. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లోనే మాయం..!

మొదటి పేజీ తరువాయి..

ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శాఖ ఆధీనంలో ఉన్న వాహనాలు వరుసగా మాయమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తుండగా, తాజాగా జరిగిన ఘటన ఆ ఆరోపణలకు మరింతబలంచేకూర్చినట్లుస్థానికవర్గాలు పేర్కొంటున్నాయి.

సాధారణంగా పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు కట్టుదిట్టమైన భద్రత ఉండాలి. అయితే భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిల్వ ఉంచిన ఓ మోటార్ సైకిల్ కనిపించకుండా పోవడం శాఖలోనే కలకలం రేపింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వాహనం మాయమైన విషయం రెండు రోజుల తరువాత మాత్రమే సిబ్బంది గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది.

### సీసీ కెమెరాల్లోనూ కనిపించని జాడ..!

వాహనం గల్లంతైన విషయం తెలిసిన తరువాత అధికారులు స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించినా దొంగిలించిన వ్యక్తి పై స్పష్టమైన ఆధారాలు లభించలేదని సమాచారం. అనంతరం సమీప ప్రాంతాల్లోని ప్రైవేట్ సంస్థల సీసీ ఫుటేజీలను పరిశీలించగా అనుమానితుడు గుర్తింపబడ్డాడని తెలుస్తోంది. యుబి రోడ్డులోని ప్రముఖ వస్త్ర దుకాణం వద్ద లభించిన సిసి ఫుటేజీ ఆధారంగా అనుమాని తుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే అతనిపై ఎలాంటి కేసు నమోదు చేశారనే విషయంలో స్పష్టత లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### కేసు పెడితే గుట్టు రట్టవుతుందా..?

అనుమానితుడిని పట్టుకున్నప్పటికీ దొంగతనం కేసు నమోదు చేయకుండా ప్రతిరోజూ స్టేషన్‌కు వచ్చి సంతకం చేయాలని మాత్రమే ఆదేశించారనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ దొంగతనం కేసు నమోదు చేస్తే స్టేషన్ భద్రతా వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి వివరాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

### స్టేషన్ చుట్టూ బెల్ట్ షాపుల బహిరంగ వ్యాపారం

మరోవైపు భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ చుట్టుపక్కల బెల్ట్ షాపులు బహిరంగంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా కనిపించని విధంగా ఎక్సైజ్ కార్యాలయం పక్కనే వరుసగా మద్యం విక్రయ కేంద్రాలు నడుస్తుండటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం సేవకులతో ఆ ప్రాంతం కిటకిటలాడుతోందని స్థానికులు చెబుతున్నారు. అక్రమ మద్యం నియంత్రించాల్సిన శాఖ కార్యాలయం సమీపంలోనే ఇటువంటి పరిస్థితులు ఉండటం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

### మహిళా సంఘాల ఆగ్రహం

ఈ వ్యవహారంపై మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ స్వాధీనం చేసుకున్న మద్యాన్ని అక్రమంగా విక్రయించేందుకే స్టేషన్ పరిధిలోని బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవాలు ఏమిటన్నది తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

### ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్

స్టేషన్ ఆవరణలో వాహనం మాయం కావడం, అనుమానితుడిపై కేసు నమోదు విషయంలో స్పష్టత లేకపోవడం, స్టేషన్ పరిసరాల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై వస్తున్న ఆరోపణలు వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్సైజ్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఈ ఘటనలపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇటి సంఘటనలపై స్థానిక ఎక్సైజ్ శాఖ సీఐను ప్రభాతవార్త వివరణ కోరగా తమ స్టేషన్ పరిధిలో వాహనాల చోరీ జరగలేదని చోరీ కి గురైన వాహనం తమది కాదని అంతగమించి ఎటువంటి సమాచారం ఇవ్వమని అన్నారు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్‌రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్టీరియల్ స్టాఫ్ సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## లంకపల్లిలో భారీ చోరీ పెనుబల్లి

జూన్ 2 ప్రభాతవార్త :

మండల పరిధిలోని లంకపల్లిలో సోమవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన ఓ రైతు ఇంట్లో భారీ చోరీకి పాల్పడ్డారు. వేసవి కాలం కావడంతో గ్రామానికి చెందిన భీమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి దంపతులు ఇంటి ముందు ఉన్న వరండాలో నిద్రించారు. ఇట్టి విషయాన్ని గమనించిన దుండగులు ఇంటి వెనక నుండి తలుపులు ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న 108 గ్రాముల బంగారం సుమారు 15 లక్షల విలువ చేసే బంగారాన్ని, 900 గ్రాముల వెండి సుమారు రెండున్నర లక్షల విలువైన వెండిని, 20వేల నగదును ఎత్తుకెళ్లినట్లు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఉదయం నిద్ర లేచి చూసేసరికి ఇంట్లో బీరువాను పగలగొట్టి బంగారం,వెండి,నగదు దోచుకెళ్లినట్లు గుర్తించిన మల్లికార్జున్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించారు.ఎస్సై వెంకటేష్ తన బృందంతో ఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించారు.అనంతరం క్లూస్ టీం ద్వారా వేలిముద్రలను సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు

## త్యాగధనుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం

### తహశీల్దార్ అరుణ

### కొనిజర్ల మండలంలో ఘనంగా

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

కొనిజర్ల జూన్ 02ప్రభాత వార్త :



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా గొంతెత్తి నిలదించి పోరాడిన ఎందరో మహనీయ, త్యాగధనుల కృషి ఫలితమే నేడు సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని స్థానిక మండల తాసిల్దార్ నారపోగు అరుణ అన్నారు. జూన్ 2వ తారీకును పురస్కరించుకొని 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు కొణిజర్ల మండల కేంద్రంలో గల తాశీల్దార్ కార్యాలయంలో.. తహశీల్దార్ నారపోగు అరుణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉపేంద్రయ్య తో పాటు మిగతా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు,కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి, తెలంగాణ గీతం,జాతీయ గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా విడిపోతేనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన మేధావులు, ప్రజా సంఘాలు,ప్రజాస్వామికవాదులు,నాయకులు ముక్తకంఠంతో ప్రత్యేక తెలంగాణ కోసం గొంతెత్తి నినదించి అలుపెరుగు పోరాటం చేసిన ఎందరో ప్రాణ త్యాగధనుల కృషి ఫలితమే నేడు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం. ఎంత గొప్ప త్యాగాల చరిత్ర కలిగిన రాష్ట్రంలో మనముండడం చాలా గర్వకారణమని.. ముఖ్యంగా యువత ఉన్నత చదువులు,ఆశయభావాలతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను చేరుకొని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడినప్పుడే.. మహనీయులకు మనం అర్పించే నిజమైన గణనివాలి అని ఉద్బోటించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా మండల ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది,సర్పంచులు,నాయకులు, ప్రజలు,పాల్గొన్నారు.

## కామేపల్లి లో శివాలయం నిర్మాణానికి పుచ్చకాయల కృష్ణ యాదవ్ దంపతులు వితరణ



కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల కృష్ణ యాదవ్ భద్రమ్మ దంపతులు మండల కేంద్రమైన కామేపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గురు హరి హర మహా క్షేత్రం ఆలయం కు లక్ష 116 వేల రూపాయలను మంగళవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు వితరణగా అందజేశారు. పుచ్చకాయల కృష్ణ భద్రమ్మ దంపతులు వారి కూతుర్లు, అల్లుళ్లు,మనవళ్ళు, మనుమరాండ్లు కలసి నూతన నంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికివితరణగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీకి చెందిన దమ్మాలపాటి శివాజీ, తాళ్లగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల కోటయ్య, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నా రు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఏన్కూరు,జూన్ 02, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ..ప్రైవే టు కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్ది రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ఆయా కార్యాలయాల ఎదుట అధికారులు జెండాలను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 2014 జూన్ రెండవ తేదీన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో 12 సంవత్స రాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి.మండల తహసీల్దార్ కా ర్యాలయం నందు ఎమ్మార్వో సి హెచ్ శేషగిరిరావు..పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నారబోయిన సంధ్య..మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో భాగ్యశ్రీ ..మండల వనరుల భవన కేంద్రం నందు ఏవో నరసింహా రావు..ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టరు నంద్యాల బాలకృష్ణ..తిమ్మారావుపేట గ్రామం లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ విద్యుత్ కార్యాలయం నందు ఏడిఈ మహమ్మద్ యాసీన్..విద్యుత్ కార్యా లయం నందు ఏఈ ముడితే ఉమాకాంత్..పశు వైద్యశాలల నందు డాక్టర్ గుమ్మడి సుబ్బారావు..డాక్టర్ స్వాతిల త..వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చి రామ్ నాయక్.. వ్య వసాయ కార్యాలయం నందు ఏవో నరసింహ రావు..ప్రభుత్వ ఆయుర్వేదం హాస్పటల్ నందు డాక్టర్ శంకర్..సొ సైటీ కార్యాలయము నందు.. అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు. .ఉపాధిహామీ పథకం కార్యాలయము నందు ఏ పీవో సూరయ్య..ఇందిరా కాంతి పథకం కార్యాలయం నందు ఏపియం శ్యామ్ కుమార్ జాతీయ జెండాలను ఆవి ష్కరించారు.మండలములోని ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంతా జాతీయ జెండాను ఎగురవేశారు. మండలములోని వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయాల నందు సర్పంచులు..సెక్రటరీలు జాతీయ జెండాలను ఎగరవేశారు.మండలంలోని రైతు వేదిక భవనముల నందు మండల విస్తరణ అధికారులు జాతీయ జెండాను ఎగు ర వేశారు.అదే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉద్యమ కారులు..వివిధ పార్టీల నాయకులు తెలంగాణ తల్లి కి పూలమాలలు వేసి..జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప లువురు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం..ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.అ మరవీరులకు సెల్యూట్ చేసి తెలంగాణ త్యాగములో అశువులు బాసిన వారికి ఘన నివాళులర్పించారు.తెలంగా ణ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపా ధ్యాయులు,మండల విస్త రణ అధికారులు,ఉప సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ స్వర్పచులు,మాజీ ఉప స ర్పంచులు,అన్నిశాఖల సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్ట్ కామ్రేడ్ భూపతయ్య

కొణిజర్ల జూన్ 02 ప్రభాత వార్త :



ఆదర్శ కమ్యూనిస్టు భావాలు కలిగిన గొప్ప నాయకుడు, అమరజీవి కామ్రేడ్ చింతనిప్పు భూపతయ్య అని పలువురు నాయకులు ఉద్ఘాటించారు. మండల పరిధిలో చిన్నమునగాల గ్రామానికి చెందిన, అమరజీవి కామ్రేడ్ చింతనిప్పు భూపతయ్య ద్వితీయ వర్ధంతి కార్యక్రమం బుధవారం నాడు.స్వగ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్థానిక సిపిఎం గ్రామ శాఖ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు,.. అమరజీవి కామ్రేడ్ భూపతయ్య చిత్రపటానికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా భూపతయ్య సతీమణి చింతనిప్పు హేమలత,వారి కుమార్తెలు శిరీష,శ్రీ హరిత పెద్దల్లుడు పాతూరు శ్రీనివాసరావు,మనుమరాలు ఆధ్వర్యంలో.. స్థానిక పేదలకు వస్త్ర దాన చేసినారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ..కామ్రేడ్ భూపతయ్య జీవితకాలం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) లో కొనసాగి.. ఆదర్శ కమ్యూనిస్టుభావాలతో ముందుకు సాగుతూనే..నిరంతర అధ్యయన శీల భావాలను ప్రజలతో పంచుకునే వారని, ఆయన లేని లోటు పోద్చలేమని, అయన అడుగు జాడల్లోనే కుటుంబం సిపిఎం పార్టీకి ఎంతో అండగా ఉందని,గతంలో ఖమ్మం పట్టణం వరద ముంపునకు గురైనప్పుడు పేద ప్రజలకు ఆహారాన్ని స్వయంగా తయారు చేసి 100 కుటుంబాలకు అందజేశారు. అదేవిధంగా స్వగ్రామంలో ప్రధాన కూడళ్లలో ప్రజలు కూర్చునేందుకు 20 బల్లాలు వేయడం జరిగిందని గుర్తు చేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపతయ్య బంధువులు, స్నేహితులు, సిపిఐ(ఎం) పార్టీ చిన్నమునగాల గ్రామ శాఖ సెక్రెటరీ చింతనిప్పు నరసింహారావు, కంపసాటి శివ రామకృష్ణ, శాఖ సభ్యులు చెరుకుమల్లి మోహన్ రావు పురుషోత్తం తాతా నాగేశ్వరరావు,పాపగంటి ఆశీర్వాదం పాపగంటి బెంజిమెన్, పార్టీ సానుభూతిపరులు, గోపారం సొసైటీ మాజీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మేనల్లుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపూడి కృష్ణారావు, సిపిఐ మండల కమిటీ సభ్యులు పాపగంటి సుదర్శనం, పాపగంటి చిన్నబాబు, కాంపెల్లి ముక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు

### జాతీయ పతాకాల ఆవిష్కరణ

కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలను మండల కేంద్రమైన కామే పల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు.వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.వేడుకల విశిష్టతను వివరించారు.అభివృద్ధి సం క్షేమాన్ని కూడా వివరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి.రవీందర్, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ రఫీ, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి జాతీయ పతాకాలను ఆవి ష్కరించారు.అదేవిధంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బుజ్జి, ఆర్వేపురం బస్టాండ్ సెంటర్ లోబీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,స్వామి వివేకానంద సెంటర్ లో బిజెపి మండల అధ్యక్షులుజర్పుల రా మారావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం పతాకాన్ని ఆవి ష్కరించారు.స్వీట్స్ పంపిణీ చేశారు.అమరవీరులు, విద్యార్థుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ సంబరా లలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పి ఆర్ ఏ ఈ సునావత్ అశోక్, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేంద్ర, ఆర్ ఐ విజయభాస్కర్, ఏ ఎస్ ఓ ఎం.నాగార్జున్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది క్రాంతి కుమారి, ఎం.సుజాత,జి పి ఓ లు, భూక్య శ్రీను నాయక్, సింగం వెంకన్న, అప్పారా వు, సొసైటీ సీఈఓ గాదె నాగయ్య, చిప్ప లపల్లి రఘుపతి, భూక్య నరేష్ తదితరు లు పాల్గొన్నారు.అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త లింగాల సెంటర్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, జాటోత్ జాయ్ లూసీ, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల, డ్రైవర్ల గొంతు నొక్కుతున్న యాజమాన్యం

## - వీకే ఓసిలో అల్పాహారంలో బొద్దింక దర్శనం

## - ప్రైవేట్ మెస్ యాజమాన్యం నిర్లక్ష్యం కావాలని

## పురుగులు వేస్తున్నారని యాజమాన్యం వింత వాదం





రుద్రంపూర్, జూన్ 2 ప్రభాతవార్త: వీకే ఓసి లో డ్రైవర్లకు పెట్టె ఆహారంలో మరోసారి పురుగు దర్శనమిచ్చింది. మంగళవారం ఓసి లో ఉదయం టిఫిన్ సమయంలో డ్రైవర్లు టిఫిన్ చేస్తుండగా ఆహారంలో బొద్దింక కనబడింది. దీంతో డ్రైవర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గడచిన 40 రోజుల్లో ఆహారంలో మూడుసార్లు పురుగులు కనపడ్డాయి. ప్రైవేట్ మెస్ నిర్వహణ పట్ల డ్రైవర్లు అసహనంతో ఉన్నారు. ఆహారంలో పురుగులు వస్తున్నాయని డ్రైవర్లు ఫిర్యాదు చేస్తుంటే, ఉద్దేశ పూర్వకంగానే ఆహారంలో డ్రైవర్లే పురుగులు వేసి వివాదం సృష్టించాలని చూస్తున్నారని యాజమాన్యం చెబుతుండడం హాస్యాస్పదంగా ఉంది. పురుగులు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తే ఎక్కడ తమ ఉద్యోగం తొలగిస్తారో అని భయంతో ప్రైవేట్ డ్రైవర్లు పురుగుల ఆహారాన్ని పరమాన్నంగా తింటున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ మెస్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, కనీసం హెచ్చరిక కూడా జారీ చేయకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రైవేట్ మెస్ యజమాని వెనక లోకల్ రాజకీయ నాయకుల అండదండలు ఉండటం తోనే పురుగుల ఆహారం పెట్టినప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవట్లేరని పలువురు చర్చించుకుంటున్నారు.




# ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, జూన్ 2 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు, పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది మహనీయుల త్యాగాల ప్రతిరూపం అని వారి పోరాటాల, ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని,సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అదేవిధంగా సామాన్య ప్రజలకు న్యాయం చేకూరే విధంగా సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పతకాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇన్స్పెక్టర్ రాజు వర్మ వర్ల పోలీస్ స్టేషన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్స్ బి.రవి ఇరువురికి శౌర్య పతకాలు వచ్చిన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో కఠిన, ఉత్తమ సేవ, సేవ పతకాలు పొందిన వారికి కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజనల్ డిఎస్పి ఆదినారాయణ, డిసిఆర్బి డీఎస్పీ మల్లేష్ స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్హెచ్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు..

సుజాతనగర్, జూన్ 2 ప్రభాతవార్త:






సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మంగళవారం చేపట్టే మహా ధర్నా చేయనీయకుండా ఎల్హెచ్పీఎస్, గిరిజన సంఘాలు, నాయకులు, కార్యకర్తలను పోలీస్ యంత్రాంగంతో గృహ నిర్బంధం చేసి నిర్బందించారు. ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ను కొత్తగూడెం పోలీసులు శీవీలితిజుతిళితిలీ సాయంత్రం ముందస్తుగా అక్రమ అరెస్టు చేసి సుజాతనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించి నిర్బంధించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 25 గంటలు పోలీస్ స్టేషన్ లో ఉంచారు. అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరు. ఉద్యమాలను ఉధృతం చేస్తాం... సింగరేణి ఓపెన్ కాస్ట్ బాంబ్ బ్లాస్ట్ ల వలన నష్టపోతున్న బాధితుల సమస్యలను పరిష్కరించని యెడల, త్వరలో హైదరాబాద్ సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులూ అన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 19 భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రభుత్వ అధికారులు ధిక్కరించారని ధ్వజమెత్తారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లలో బాంబ్ బ్లాస్ట్ ల వలన ప్రభావిత ప్రాంతంలోని ఇల్లులు పగుళ్ళు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉన్నది. పర్యావరణం కాలుష్యం అవడం వలన అక్కడ నివసించే ప్రజలు అనారోగ్యానికి గురి అయి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. తక్షణమే ప్రజలను ఆదుకోవాలన్నారు. అరెస్ట్ అయినా వారిలో ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్యా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్, బర్మావత్ హర్యా నాయక్, లచ్చు నాయక్, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ నాగేశ్వరరావు నాయక్, పృథ్వీ నాయక్, సాయి నాయక్, రాంప్రసాద్ నాయక్, భగవాన్ దాస్ నాయక్, హరిదాసు నాయక్. రవి నాయక్.సక్రు నాయక్, కర్నా నాయక్, కిషన్ నాయక్, విజయ్ నాయక్, బాలా నాయక్ ఉన్నారు.

# ఉద్యమకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం...

కొత్తగూడెం టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:



జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి కేజీఎస్ మ్యాథ్యూస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలిదశ, మలిదశ ఉద్యమకారులు, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ్యాథ్యూస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు అవతరణ దినోత్సవం గర్వకారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సేవలను గుర్తిస్తూ వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ముఖ్యమంత్రి దృష్టికి ఉద్యమకారుల సమస్యలను పలుమార్లు తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని, ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి త్వరలోనే మార్గం సుగమమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి. రామచందర్, కామేశ్వరరావు, రాజయ్య, కొమరయ్య, వీరస్వామి, సీతారాం, మంగపతి, గౌస్, పురుషోత్తం, మాతి నాగేశ్వరరావు, కృష్ణార్జునరావు, మందే అంజనేయులు, టి. వెంకట రాజయ్య, గోద రమేష్, శ్రీహరి, కామేశ్వారారావు, నాగేశ్వరావు, దామేరాకొండ మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల నగర్ వాసులకు రెండో విడతలో అవకాశం కల్పించాలి...

కొత్తగూడెం టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాత కొత్తగూడెంలోని నూతన వెన్నెల నగర్ కాలనీలో 75 గజాల ప్రభుత్వ స్థల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ముందు తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా, రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ దినం కావడంతో లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఎండిస్తామని ఇది నిరంతరం ప్రక్రియ అని చెప్తుంది తప్ప ఆచరణలో 10 12, 20, ఇల్లు డివిజన్లో వారీగా నామమాత్రం కేటాయించుతుండడంతో అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగరంగ వైభవంగా ప్రారంభిస్తున్న పథకం మాటలకు చేతలకు అనేక తేడాలు ఉంటున్నాయని ఆయన విమర్శించారు. వెన్నెల నగర్ లో పెండింగ్ లో ఉన్న 600 మందికి రెండో విడతలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఐదు లక్షల మంజూరు చేయాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఏరియాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




రుద్రంపూర్, జూన్ 2 ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలో 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు జీఎం ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపానికి, జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే అమరవీరుల స్థూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అదే విధంగా ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని మరియు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జీఎం గారు మాట్లాడుతూ.. ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 12 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలేం రాజు గారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా రుద్రంపూర్ ప్రగతివనంలో సాయంత్రం 7 గంటల నుండి వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన రాసపల్లి మురళీకుమార్ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు, కన్వీనర్, పిఓ వికేసిఎం ఎంవి నరసింహారావు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ఐ.ఎన్.టీ.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, ఏజీఎం (సివిల్ )రామకృష్ణ, ఫైనాన్స్ (ఏజీఎం) బిబిత్స, ఏజెంట్ పివికే రామ్ బరోస్ మెహతో, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌరియా, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి , ఏరియా సెక్యూరిటీ అఫిసర్ అభిలాష్, ఏఐటీయుసి ఫిట్ సెక్రెటరీ కే. సౌజన్య, ఐఎన్ టియుసి ఫిట్ సెక్రెటరీ సిహెచ్ సాగర్, ఇతర అధికారులు ,యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**బోనకల్, ప్రభాతవార్త:**
13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు, ముందుగా బోర్డర్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూల మాల వేసి అమరులకు ఘన నివాళులు అర్పించారు,అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సుధాకర్.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమాదేవి , స్త్రీ శక్తి భవన్లో మండల సమైక్య అధ్యక్షురాలు. జాతీయ జెండా ఆవిష్కరించారు.మండల ప్రజలకు అధికారులకు వివిధ రాజకీయ నాయకులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పొదిలి వెంకన్న జాతీయ జెండా ఎగరవేసి తమ సిబ్బందితో కలిసి రాష్ట్ర అవసర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ వేముల స్రవంతి జెండా ఎగరవేశారు, నీటిపారుదల శాఖ కార్యాలయంలో మండల డీఈ తమ్మారపు వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగరవేశారు, స్థానిక బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి జాతీయ జెండా ఎగరవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, వీరితోపాటు మండల కేంద్రంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచులు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేసి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



డిప్యూటీ తాసిల్దార్ జి లక్ష్మణ్ నాయక్, ఆర్ఐ మైథిలి,ఏపిఎం కే వెంకటేశ్వర్లు,సర్వేయర్ రమేష్, ఏపీఓ బీ కృష్ణకుమారి, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది , పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మధిర జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు మున్సిపాలిటీ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పాఠశాలలు కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం పతాకావిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ సామినేని సుజాత తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు మండల పరిషత్ లో ఎంపీడీవో బి వెంకటేశ్వర్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి దీప్తి వేముల, రూరల్ సర్కిల్ కార్యాలయంలో సిఐడి మధు పట్టణ సర్కిల్లో సిఐ దోమల రమేష్ భరత్ విద్యా సంస్థల్లో డైరెక్టర్ కరస్పాండెంట్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, శ్రీవిద్య జూనియర్ డిగ్రీ కళాశాలలో అనిల్ కుమార్ నెహ్రూ తాళ్లూరు రమేష్, రూరల్ పిఎస్ లో ఎస్సై లక్ష్మీ భార్గవి, రైల్వే పోలీస్ స్టేషన్లో ఆర్ హెచ్ సి సి వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ మండల అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు పారుపల్లి విజయ్ కుమార్





తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, బిఆర్ఎస్ కార్యాలయంలో లింగాల కమల్ రాజ్ బిక్కి ప్రసాద్ బిజెపి కార్యాలయంలో శివరాజ్ సుమంత్ గడ్డం శ్రీహరి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉద్యమకారుల జేఏసీ నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో విద్యా సంస్థల్లో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

# తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి

## - తాసిల్దార్‌కు వినతి పత్రం

**మధిర జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షలో భాగంగా తొలి మలిదశ ఉద్యమాలలో పాల్గొన్న అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి ఆదుకోవాలని మంగళవారం తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాటి ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షల మేరకు ఏర్పాటైన రాష్ట్రంలో పదేళ్ల కాలం ఉద్యమకారులను గుర్తించడమే లేకుండా పోయిందని వారి సేవలను గత పాలకులు విస్మరించారని అన్నారు రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల భాగంగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఆచరణలోకి తీసుకోకపోవడం ఆవేదన కలిగిస్తున్నదని అన్నారు. తెలంగాణ తొలి గుమ్మంగా ఉన్న మధిర ప్రాంతంలో రెండు దశలో జరిగిన ఉద్యమంలో పోరాట స్ఫూర్తి కొనసాగిందన్నారు. తెలంగాణ వ్యతిరేకులు రాష్ట్ర ఏర్పాటును విమర్శించిన అనేకమంది ప్రభుత్వ సౌకర్యాలను పదవులను గౌరవాలను పొందుతున్నారని, ఆకాంక్షను సాకారం చేసుకోవడంలో పాటుపడిన వారికి



కనీస గుర్తింపు మృగ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న నిరక్ష్య విధానం సరైంది కాదని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చర్యలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.1969 తెలంగాణ తొలి తరం ఉద్యమకారుల మధిర సంఘం అధ్యక్షులు, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, సెక్రెటరీ బాబురావు మలితరం ఉద్యమకారులు ఎర్రుపాలెం మండలం అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి,సెక్రటరీ నరాల శంకర్ రెడ్డి ముప్వా వెంకయ్య బాబు,రమావత్ బాబురావు, వెల్లంకి రాజేంద్రప్రసాద్, బాహటం సుబ్బరాజు, మాధవరపు నాగేశ్వరరావు, ఎలగందుల రాధాకృష్ణ, అవధానుల భాస్కర శాస్త్రి కప్పగంతుల పట్టాభిరామ శర్మ, దోసపాటి సోమేశ్వరరావు, మల్లీడి పురుషోత్తం, చుంచు వెంకటేశ్వరరావు, కుందా వెంకటనారాయణ, కంభంపాటి వెంకటేశ్వర స్వామి, కె.ఎల్. బసవేశ్వర రావు ఉన్నారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**- కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 02, ప్రభాతవార్త:**
ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రాజకీయ నాయకత్వం ఆలోచనలు, కృషితో పాటు ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ ప్రాంత అభివృద్ధికి మనమంతా పునరంకితం కావాలని సూచించారు.




# మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో హోమియోపతి వైద్య సేవలు

**మధిర జూన్ 2 ప్రభాతవార్త:**
స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో హోమియోపతి వైద్య సేవలు వారంలో మూడు రోజులపాటు అందించనున్నట్లు హోమియోపతి విద్యాధికారి డా. భార్గవి తెలిపారు. ఇప్పటివరకు హోమియోపతి వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, ఇకపై ఆ ఇబ్బంది ఉండదని ఆమె పేర్కొన్నారు.ప్రజల సౌకర్యార్థం ఈ సేవలను అందుబాటులోకి తెచ్చామని, రోగులు ప్రతి సోమ, మంగళ, బుధవారం ఆసుపత్రిలో హోమియో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యంతో దీర్ఘకాలిక, సాధారణ వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. హోమియోపతి వైద్యుని సలహాలు, సూచనలతో పాటు ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు.

# జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**ఖమ్మం,టౌన్ ప్రభాతవార్త:**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, జనంసాక్షి బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో బి అశోక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ కే తేజస్వి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఈ రాము, పశువైద్యశాలలో డాక్టర్ వేమూరి సంతోష్, కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద మండల మాజీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, బిజెపి దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు, టిడిపి దిమ్మె వద్ద మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**రుద్రంపూర్, జూన్ 2 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ్మ లు పాల్గొని జెండా ఆవిష్కరించారు. వైస్ ప్రెసిడెంట్స్ గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పివికె ఫైవ్ షాఫ్ట్, ఆనంద ఖని జంక్షన్ ఆఫ్ లోడింగ్ దగ్గర రామవరం టిబిజికేఎస్ ఆఫీస్, కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ ఆఫీసులలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం హెడ్ ఆఫీస్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి పూలు సమర్పించి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అణిచివేతను నీళ్లు నిధులు నియామకాల దోపిడి పై నాడు కేసీఆర్ ఉద్యమం ప్రారంభించారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఏ లక్ష ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి 14 ఏళ్లపాటు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అనంతరం పదేళ్లపాటు అధికారం చేపట్టి తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సంక్షేమాన్ని అందించారని కొనియాడారు. అనంతరం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు 420 అసత్యపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ కన్నా కలల తెలంగాణను విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనపట్ల అసహనంతో ఉన్నారని, వచ్చేది గులాబీ జెండా బిఆర్ఎస్ ప్రభుత్వమే టీబీజీకేఎస్ యూనియన్ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో సీ సీ ఏమ్ మహేందర్, పిట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూరజ్, ఆంజనేయులు, సూర్యనారాయణ, జయపాల్, రాంబాబు, అరుణ్, బొట్ల స్వామి, అమరేందర్, హైమద్, బాలాజీ, గడపరాజేష్, సంతోష్, రంజిత్, దినేష్, విక్రమ్, రాజేష్, ఖాజా, పూర్ణ, షణ్ముఖ్, యాకుబ్ పాషా, నరేందర్, అమన్, షోయబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## చాతకొండ 6వ బెటాలియన్‌లో వేడుకలు...

**లక్ష్మీ ్మదేవిపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**



మండలంలోని 6వ బెటాలియన్ చాతకొండలో కమాండెంట్ పి.సి.వి రమణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి అనంతరం జాతీయ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎందరో కృషి ,త్యాగాల వలన చిరకాల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది, తదనంతరం మిఠాయిలు పంపిణీ చేసి, రాష్ట్ర అభివృద్ధి కి, ప్రజల సేవకు అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్.అబ్దుల్ రషీద్, కె శంకర్, మరియధాస్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం డీఈఓగా డి.వాసంతి బాధ్యతల స్వీకరణ...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 2 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణిగా డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి ని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని డి. వాసంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి

- గ్రామ/వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలి
- ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**కొత్తగూడెం, జూన్ 2 ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా పర్యావరణ వారోత్సవాలపై సమీక్ష – గ్రామ/వార్డు సభల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాదు నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అదే విధంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా, లక్ష ్యబద్ధంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ/వార్డు సభలను నిర్దేశిత తేదీలైన ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో తప్పనిసరిగా నిర్వహించాలని, దానికి అవసరమైన ఏర్పాట్లు విస్తృత స్థాయిలో చేయాలని ఆదేశించారు. ఈ సభల ద్వారా ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు . వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కాలువల శుభ్రత, నీటి నిల్వల నిర్వహణ, వరద నియంత్రణ చర్యలు ముందస్తుగా చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రత కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ, గ్రామీణ పారిశుధ్య బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి హరిత కవచాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. నిర్ణయించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు. గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు .పంటల మార్పిడి, వర్షాకాల సన్నద్ధత చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ జిల్లాలో అన్ని కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా అమలు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్షి ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సిపిఓ సంజీవరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "ఏపీపీ"లుగా అజయ్ కుమార్, అనిల్ కుమార్

**కొత్తగూడెం లీగల్, జూన్ 2 ప్రభాతవార్త:**





కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కు సాధారణ బదిలీలలో భాగంగా కొట్టే అజయ్ కుమార్ కొత్తగూడెం లో మంగళవారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన బెల్లంపల్లి నుండి బదిలీపై వచ్చారు. కొత్తగూడెం మొదటి, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులకు నర్సింగోజు అనిల్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించిన విషయం పాఠకులకు విదితమే.

## త్రివేణి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లక్ష్మీ ్మదేవిపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**

స్థానిక త్రివేణి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి. జగదీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తుచేశారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో త్రివేణి విద్యాసంస్థల సీఆర్ఓ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, నేతాజీ సూర్యనారాయణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన యూనిటీ

**సుజాతనగర్, జూన్ 2 ప్రభాతవార్త:**



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సుజాతనగర్ హై స్కూల్ హెచ్ఎం సహకారంతో "యూనిటీ" ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గురించి హెచ్ఎం జెండాను ఎగురవేసి సవివరంగా వివరించారు. ఉపాధ్యాయులందరూ కూడా ఒక్కొక్క మొక్కను నాటి మొక్కల ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, ఫౌండేషన్ నిర్వాహకులు వీరేష్, రిషి కుమార్, సాగర్, వంశీ, ముఖ్య అతిథులుగా మూకర కృష్ణ, కొమారి హనుమంత రావు, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ..

- కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ
- ఆనాడు రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి..
- 2009 తెలంగాణ ప్రకటన తర్వాత కాంగ్రెస్ కుట్ర
- ఖమ్మం కేఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- బీఆర్ ఎస్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:








కేసీఆర్ ఒక్కడిగా పిడికిలి బిగించి కొట్లాడి మందిని ఏకం చేసి సాధించినదే తెలంగాణ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం లో జాతీయ జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి కేసీఆర్ పిడికిలి బిగించి గులాబీ జెండా ఎత్తారని ,సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కేసీఆర్ తో కలిసి నడిచామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులకు అనేకసార్లు కేసీఆర్ త్యాగం చేశారని సబ్బండ వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది అని గుర్తుచేశారు. ఆనాటి సమైక్య పాలకులు వల్ల తెలంగాణ అణిచివేతకు గురైందని ఖమ్మంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లేదనే అపోహతో ఆనాడు కేసీఆర్ ను అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారని ఆరోపించారు. ఖమ్మం జిల్లా జైలులో ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ ఉన్నప్పుడు ఆయనతో కలిసి ఉద్యమాన్ని ఖమ్మం జిల్లాలో నడిపింది ఒక్కటి రెండు పార్టీలు మాత్రమే అని పువ్వాడ అన్నారు. 2009లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రకటన చేసి మళ్లీ కుట్రలు పన్నారని తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఇవాళ అమరవీరులకు నివాళులు అర్పించడం గమనార్హం అన్నారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ వ్యతిరేక శక్తులు ఆనాడు తెలంగాణను అణచివేయాలని కుట్రలు చేశారని కేసీఆర్ పాలనలో ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంగ్రెస్ నమ్మకద్రోహాన్ని ప్రజలకు వివరించినా కాంగ్రెస్ హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారని అధికారంలోకి వచ్చాకా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు, గ్యారంటీలను నెరవేర్చకుండా మోసం చేసిందనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతుంది అసలు కాంగ్రెస్ నాయకులు కాదని విమర్శించారు. నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వస్తే 11 రోజులు పస్తులు ఉన్న పవన్ కళ్యాణ్ వచ్చి నవ నిర్మాణం చేస్తాననడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. రెండు కళ్ల సిద్ధాంతంతో చంద్రబాబు నాయుడు ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటే రేవంత్ గొప్పతనం అర్థం అవుతుందన్నారు. ఆనాడు మహారాష్ట్ర సీఎంతో చర్చించిన తెలంగాణ కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని కాంగ్రెస్ కుక్కమూతి పిందెలు కాళేశ్వరం ప్రాజెక్టు పై విషప్రచారం చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. కేసీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగినంత ఖమ్మం జిల్లా అభివృద్ధి ఎప్పుడు ఎవరూ చేయలేదని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని ఇది జెన్ జీ కాలం అని యువతకు పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తాం నాయకత్వం ఇస్తాం యువత కోసం నేను సైతం పక్కకి జరిగేందుకు సిద్ధంగా ఉన్నానని పువ్వాడ అన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకూ 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని మహిళలకు జాతీయ పార్టీలు అన్యాయం చేశాయని రాబోయే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో యువతకు, ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ఖమ్మం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ నగర, మండల అధ్యక్షులు పగడాల నాగరాజు, వీరు నాయక్, మాజీ చైర్మన్లు కూరాకుల నాగభూషణం, గుండాల(ఆర్‌జెసీ) కృష్ణ, ఖమర్, బచ్చు విజయ్ కుమార్, నాయకులు గిరిబాబు మనీషా లక్ష్మి ,ఉద్యమ నాయకులు ఉప్పల వెంకట రమణ, బొమ్మెర రామ్మూర్తి, తిరుమల్ రావు, తాజుద్దీన్ మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బుల్, శీలంశెట్టి వీరభద్రం, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, పసుమర్తి రామ్మోహన్, బుర్రి వెంకట్ కుమార్, బత్తుల మురళి, మాటేటి నాగేశ్వరరావు, పల్లా రోజ్ లీనా, బిక్కసాని ప్రశాంతి జస్వంత్, పగడాల శ్రీవిద్య, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, షకీనా, ధనలక్ష్మి లీగల్ సెల్ నాయకులు సుగుణ రావు, కొత్త వెంకటేశ్వరరావు, సిరిపురపు సుదర్శన్, వెంకట అప్పారావు, రామారావు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




## కఠిన సేవకు కీర్తి పతకం..!

- చిన్నతండ నుంచి పోలీసు గౌరవ శిఖరాలకు..!
- ఉగ్ర, నక్సల్ ప్రాంతాల్లో సేవలకు రాష్ట్ర గుర్తింపు
- ఆక్టోపస్ సీఐ జానయ్యకు ప్రతిష్ఠాత్మక పురస్కారం
- ధైర్యం.. నిబద్ధత.. నిజాయితీకి దక్కిన గౌరవం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త జూన్ 2 :** విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, అంకితభావానికి గుర్తింపుగా ఖమ్మం జిల్లాకు చెందిన ఆక్టోపస్ సీఐ బానోత్ జానయ్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక "కఠిన సేవా పతకం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రభుత్వం వివిధ పతకాలను ప్రకటించగా, ఖమ్మం రూరల్ మండలం చిన్నతండ గ్రామానికి చెందిన జానయ్య ఈ అరుదైన గౌరవానికి ఎంపిక కావడం జిల్లా ప్రజల్లో ఆనందాన్ని నింపింది. 2014 బ్యాచ్‌కు చెందిన జానయ్య తన సేవా ప్రస్థానాన్ని ఉగ్రవాద వ్యతిరేక ప్రత్యేక దళమైన ఆక్టోపస్‌లో ప్రారంభించారు. అనంతరం నక్సలిజం వ్యతిరేక ప్రత్యేక దళం గ్రేహౌండ్స్‌లోనూ సేవలందిస్తూ క్లిష్ట పరిస్థితుల్లో అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.




**- చిన్నతండ నుంచి పోలీసు గౌరవ శిఖరాలకు..!**

సామాన్య కుటుంబం నుంచి ప్రతిష్ఠాత్మక పతకం వరకు జానయ్య ప్రస్థానం ఖమ్మం జిల్లా చిన్నతండ గ్రామానికి చెందిన బానోత్ జానయ్య సామాన్య కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకుని పోలీసు శాఖలో ఉన్నత స్థానానికి చేరుకున్నారు. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో విధులు నిర్వహిస్తూ సహచరుల ప్రశంసలు పొందారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. వృత్తిపట్ల అంకితభావంతో ముందుకు సాగిన జానయ్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కఠిన సేవా పతకంతో సత్కరించడం యువతకు స్ఫూర్తిదాయకంగా మారింది.

**- ఉగ్ర, నక్సల్ ప్రాంతాల్లో సేవలకు రాష్ట్ర గుర్తింపు**

ప్రమాదకర ప్రాంతాల్లో విధులు.. ప్రశంసలు అందుకున్న అధికారి ఉగ్రవాద, నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహించడం పోలీసులకు అత్యంత సవాలుతో కూడుకున్న అంశం. అలాంటి ప్రాంతాల్లో జానయ్య విశేష ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొనే క్లిష్ట పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొంటూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ప్రమాదకర ప్రాంతాల్లో దీర్ఘకాలం సేవలందించినందుకు, అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా వ్యవహరించినందుకు ప్రభుత్వం ఆయనను కఠిన సేవా పతకానికి ఎంపిక చేసింది.

**- ఆక్టోపస్ సీఐ జానయ్యకు ప్రతిష్ఠాత్మక పురస్కారం**

**- పోలీసు శాఖలో మరో అరుదైన గౌరవం**

ఆక్టోపస్, గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక దళాల్లో పనిచేసిన అనుభవం జానయ్యకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది. ఉగ్రవాద నిరోధక చర్యలు, నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లు, ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతా బాధ్యతల నిర్వహణలో ఆయన చూపిన సమర్థత ఉన్నతాధికారుల ప్రశంసలు పొందింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కఠిన సేవా పతకం ఆయన సేవలకు లభించిన అత్యున్నత గౌరవంగా భావిస్తున్నారు.

**- ధైర్యం.. నిబద్ధత.. నిజాయితీకి దక్కిన గౌరవం**

**- జానయ్యకు అభినందనల వెల్లువ**

కఠిన సేవా పతకానికి ఎంపికైన బానోత్ జానయ్యకు చిన్నతండ గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచర పోలీసు అధికారులు అభినందనలు తెలియజేశారు. గ్రామానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జానయ్య సాధించిన ఈ గుర్తింపు ఖమ్మం జిల్లాకే గర్వకారణమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని కృషి చేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని
ఆవిష్కరించిన పాఠశాల డైరెక్టర్
కొండా శ్రీధర్ రావు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 2, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ నందు తెలంగాణ ఆవిర్భావ దిన్సోతవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి గల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ "ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం" అని 1956 నుంచి జూన్ 2, 2014 వరకు తెలంగాణ ఉద్యమం నీళ్ళు, నిధులు, నియమాకాలు అనే అజెండాతో తెలంగాణ ఉద్యమం జరిగిందని, ఈ ఉద్యమంలో వేల మంది తెలంగాణ విద్యార్థులు, ఉద్యమకారులు అమరులైనారని 1956 నవంబర్ 1న పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్రాలో తెలంగాణ విలీనమైనదని పెద్ద మనుషుల ఒప్పందాన్ని ఆంధ్రా పాలకులు నిరక్ష్యం వల్ల వలన 1969 నుండి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనదని తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా క్రిష్ణవేణి పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయతర సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గీతాంజలిలో తెలంగాణ అవతరణ దినోత్సవం

ఖమ్మం విద్యా విభాగం జూన్ 2, ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస నగర్ లోని గీతాంజలి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత తెలంగాణ తల్లి చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు పూలమాలలు వేశారు. పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ నేపథ్యాన్ని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను వివరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - మణుగూరులో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో

## పినపాక ఎమ్మెల్యే పాయం





**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 02:** ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేదని అన్నారు. పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం తాము నిరంతరం శ్రమిస్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధించామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి స్తూ, ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు, యువజన, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గొడుగుల పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 02:** భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్‌లో ఏర్పాటు చేసిన భరోసా క్యాంప్ ఎస్ఐఆర్ (సర్) మ్యాపింగ్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని సొసైటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీనుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరి నగర్ పరిధిలోని బీఎల్వోలు, ఆశా వర్కర్లకు సొసైటీ తరపున గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు లీల, ఆరిఫ్, రంగ, మొయిన్, లక్ష్మణ్, యాకూబ్, ఇస్మాయిల్‌తో పాటు స్థానిక నాయకులు, శేషగిరి నగర్ ప్రజలు, భరోసా బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతిలో సింగరేణి పాత్ర కీలకం

## - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

## - మణుగూరు ఏరియాలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**మణుగూరు ప్రభాతవార్త, జూన్ 02:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ స్థానిక జీఎం కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత గాంధీజీ, డా. బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పివి కాలనీ, రామాలయం కూడలిలోని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ , డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన తర్వాత తెలంగాణ రన్ నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు జీఎంతో పాటు అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిలో, ఆదాయ సమకూర్పులో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి సారథ్యంలో సింగరేణి ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తూ విద్యుత్, రక్షణ, పర్యావరణ విభాగాల్లో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధించడం జరిగిందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 96.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని రక్షణతో కూడిన నాణ్యమైన ఉత్పత్తి ద్వారా సాధించాలని, ఇందుకు ఏరియా ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు కూడా సహకరించాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా అత్యంత ప్రతిభ కనబరిచిన ఇద్దరు ఉద్యోగులను, ఇద్దరు సేవ సభ్యులను జీఎం చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అలాగే సింగరేణి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సీఎంఓఏఐ బ్రాంచ్ సెక్రటరీ మధన్ నాయక్ ఏరియా ఎస్వో టూజీఎం శ్రీనివాస చారి , ఎం. శ్రీరమేష్, వేణుమాధవ్, ఈ శ్రీనివాస్, ఏజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, రక్షణ అధికారి వెంకట రామారావు, ఏజీఎం (ఐఈడి) రాంబాబు, డీజీఎం (సివిల్) శివ ప్రసాద్, డా. శేషగిరి రావు, ఫైనాన్స్ మేనేజర్ రమేశ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, డిప్యూటీ ఎస్ఈ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి. రామేశ్వర రావు, నరేశ్, సేవ సెక్రటరీషాకీర బేగమ్, పీఏ టు జీఎం ఆర్. రాంబాబు, వివిధ యూనియన్ నాయకులు, సేవ సమితి సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**పినపాక,ప్రభాతవార్త, జూన్ 02:** మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు, పలు పార్టీల కార్యాలయాల వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రం ఘనపాకలో గల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరులకు నివాళులు అర్పించారు.మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యాలయల వద్ద స్థానిక సర్పంచులు అధికారులు ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావానికి ఎన్నో ప్రాణ త్యాగాలు సేవలు అందించిన ప్రముఖులను ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ అమరులకు ఘన నివాళులు అర్పించారు.

# రాజ్యాంగ నిర్మాతకు అవమానం

## - పట్టించుకోని పాలకులు...

## - ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

## - అంబేద్కర్ విగ్రహం తొలగించడంపై పార్టీల వైఖరి తెలపాలి

## - మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ డిమాండ్



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 02:** అశ్వాపురంలో అంబేద్కర్ విగ్రహ తొలగింపు పై అధికార ప్రతిపక్షాల వైఖరి తెలపాలని. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 3 ద్వారానే జరిగిందని కానీ మండలంలో పాశవికంగా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అశ్వాపురంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు కూడా అశ్వాపురంలో అంబేద్కర్ విగ్రహానికి జరిగిన జరిగిన అవమానానికి అధికారులు ఎవరు స్పందించకపోవడం చాలా బాధగా ఉందని రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకు తెలంగాణ రాష్ట్రంలో రక్షణ కరువైందని, ఈ సందర్భంగా తెలియజేశారు.. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా ఎంతోమంది పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుయిందని అటువంటి తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో రోడ్డుపై ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులు అత్యంత పాశవికంగా తొలగించి పక్కన పడేసారని, ఇట్టి విషయాన్ని మాల జన సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, విగ్రహం తొలగించి ఇన్ని రోజులు అయినా కూడా ప్రతిరోజు నిరసన తెలియజేస్తున్న కూడా సంబంధిత అధికార పార్టీ నాయకులు గానీ, ప్రతిపక్ష నాయకులు గానీ ఏ ఒక్కళ్ళు కూడా పట్టించుకోకపోవడం దారుణమైన విషయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అంతేకాకుండా రాజ్యాంగం ద్వారానే భారత ప్రభుత్వం, భారత న్యాయవ్యవస్థ నడుస్తూ ఉంటే సుప్రీంకోర్టు గైడ్లెన్స్ అని చెప్పి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం తొలగించడం చాలా అన్యాయమని, ఇట్టి విషయంపై స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, మరియు జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వారి వైఖరి తెలియజేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని మరలా అక్కడ పున ప్రతిష్టించాలని అప్పటివరకు మా ఉద్యమాలు ఆగమని, లేనిపక్షంలో స్థానికంగా ఉన్న నాయకులకు ఓట్ల రూపంలో మా పనితీరు ఏమిటో చూపిస్తామని తెలియజేశారు, అంబేద్కర్ విగ్రహాన్ని మరలా అక్కడే ప్రతిష్ఠించాలని లేనిపక్షంలో న్యాయ పోరాటానికి దిగుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ప్రశంస పత్రం అందుకున్న సిఐ వెంకటేశ్వర్లు




**పినపాక, ప్రభాతవార్త, జూన్ 02:** నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన మండల పరిధిలోని ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ అంకితభావం, క్రమశిక్షణతో ప్రజలకు సేవలందించిన సి ఐ వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం సేవా పతకం ప్రదానం చేసింది. పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన వెంకటేశ్వర్లు, ముఖ్యంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక సేవా పతకంతో సీఐ వెంకటేశ్వర్లును సత్కరించింది.సహచర పోలీసు అధికారులు,సిబ్బంది సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు.విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వ గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇదే స్ఫూర్తితో సేవలను అందిస్తానని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లందు, జూన్ 2, ప్రభాతవార్త:**







12 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జెకె కాలనీ క్యాంపు కార్యాలయంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భోళ్ల సూర్యం, మండల రాము, ఐఎన్టియుసి కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ భానోత్ రాంబాబు, తాసిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ హబీబ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దన్ సింగ్, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి యు వెంకన్నబాబు, ఇల్లందు పోలీస్ స్టేషన్ లో సీఐ తాటిపాముల సురేష్ లు జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా జెకె కాలనీలోని బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, విజయలక్ష్మి ్మ నగర్ పంచాయతీలో సర్పంచ్ చందవత్ రమేష్ బాబు, సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంతోమంది ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యక్తలు పేర్కొన్నారు.

### - ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..

ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గుర్రం రాజేష్ జెండాను ఆవిష్కరించారు. సుమారుగా 1200 మంది ఆత్మ బలిదానాల వల్ల అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులతో పాటు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాటేటి మధుబాబు, తాడూరి శేఖర్, కోశాధికారి గౌరీశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శిలు రఫీ, శివ, క్లబ్బు గౌరవ సలహాదారు చాగర్ల సంతోష్, క్లబ్ సభ్యులు బత్తుల రాధాకృష్ణ, ధారావత్ వీరన్న, అబ్బూరి డానియల్, సరికొండ ప్రసాద్, సాధనపల్లి నందు, ఏఎస్ రావు, పలువురు పాల్గొన్నారు.

## వైద్య కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ త్యాగాలు పోరాటాలు ఎన్నో ఆంక్షలు ఫలితంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరిగిందని ఏర్పాటు అయిందని అమరవీరులను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో సులానగర్ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు ఏరియాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**ఇల్లందు అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త:**






12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మంగళవారం వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య హాజరై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలు, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జీఎం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని జగదాంబ సెంటర్ నుంచి బ్లాక్ డైమండ్ స్టేడియం వరకు నిర్వహించిన తెలంగాణ రన్‌లో జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు వి. రమ, అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సేవా సమితి సభ్యులు, ట్రైనర్లు, విద్యార్థులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్లాక్ డైమండ్ స్టేడియంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలు, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అమరజ్యోతిని వెలిగించారు. అనంతరం సాయంత్రం జరిగిన ప్రధాన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక కేక్‌ను కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్, సేవా సమితి స్టాల్, ఫోటో ఎగ్జిబిషన్, వైద్య సేవల స్టాల్ తదితర ప్రదర్శనలను జనరల్ మేనేజర్ ప్రారంభించి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బ్లూ మూన్ డాన్స్ బృందం ప్రదర్శించిన నృత్యాలు, కొమ్ము డాన్స్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, రవాణా, లాభాలు, టర్నోవర్ వంటి అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో సంస్థలో కొత్త ఉద్యోగాల భర్తీ, డిపెండెంట్ మరియు కారుణ్య నియామకాల ద్వారా వేలాది నిరుద్యోగ వారసులకు ఉపాధి కల్పించామని తెలిపారు. ఉద్యోగులకు అందించే లాభాల బోనస్, పండుగ అడ్వాన్స్, సంక్షేమ పథకాలను గణనీయంగా పెంచడంతో పాటు పదవీ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచడం, ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు అందించే మ్యాచింగ్ గ్రాంట్‌ను భారీగా పెంచడం వంటి అనేక సంక్షేమ చర్యలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఉద్యోగుల సొంత ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షల వరకు వడ్డీ రహిత గృహ రుణ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని, ఉద్యోగులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర చిరస్మరణీయమని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అలాగే జేకే5 ఓసీ, కేఓసీ, ఏరియా హాస్పిటల్, ఏరియా వర్క్‌షాప్‌లలో కూడా 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం రామస్వామి, కోయగూడెం పీవో గోవిందరావు, జేకే ఓసీ పీవో జాకీర్ హుస్సేన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఏరియా వర్క్‌షాప్) నాగరాజు నాయక్, డీజీఎం (సివిల్) రవికుమార్, డీజీఎం (ఎఫ్ ఏ) నాగలక్ష్మి ్మ, జేకే మేనేజర్ పి. పూర్ణచందర్, రామమూర్తి, దిలీప్ కుమార్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుండాల, జూన్ 2 ప్రభాతవార్త:**



మండల కేంద్రంతో పాటు గ్రామాలలో మంగళవారం తెలంగాఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంగీత, గుండాల పోలీస్ స్టేషన్లో సిఐ తిరుపతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ పార్వతమ్మ, గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణ నాయక్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య, డిసిసిబి బ్యాంకులో బ్యాంక్ మేనేజర్ లక్ష్మీ ్మనారాయణ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. వీరితోపాటు వివిధ గ్రామపంచాయతీ కేంద్రాలలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, మండల కేంద్రంతో పాటు గ్రామాలలో పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కన్నుల పండుగగా జరుపుకున్నారు.

## విద్యుత్ లైన్మెన్ ఉత్తమ ఉద్యోగిగా దేవ్ సింగ్

**టేకులపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ



పురస్కరించుకొని టీజీ ఎన్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో బొమ్మనపల్లి ఆపరేషన్ సెక్షన్ లో లైన్మెన్ విధులు నిర్వహిస్తున్న బి దేవ్ సింగ్ ఉద్యోగి అవార్డు ప్రధానం చేశారు 11 కెవి ముత్యాలంపాడు 190 కిలో 11 కెవి ముత్యాలపాడు ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు సేవలను గుర్తించి ఆయనకు అవార్డు ప్రధానం చేశారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల తహసిల్దార్



కార్యాలయంలో ఎమ్మార్వో వీరభద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకను జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు జూన్ 2 నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాష్ట్రం సిద్ధించి తెలంగాణ కళా సహకారమైన నాడు కావున ఈ ఆవిష్కరణ నిర్వహించుకుంటున్నామని ఎమ్మార్వో వీరభద్ర అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్ల ఆగిపోయిన బీటీ రోడ్లుమాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట రూరల్ జూన్ 2 ప్రభాతవార్త**

:కాంగ్రెస్ పార్టీ అస్మర్థత వల్లే బీటీ రోడ్లు ఆగిపోయాయని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఎద్దేవా చేశారు. తన హాయంలో మంజూరు చేసి మెటల్ పోసిన బీటీ రోడ్లను ఇంతవరకు పూర్తి చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతని తెలియజేస్తుందన్నారు. మల్లారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి దమ్మపేట ప్రధాన రహదారి వరకు, జలవాగు రోడ్డు, మండలపల్లి సబ్ స్టేషన్ నుండి లోపలికి వెళ్లే మార్గాన్ని పూర్తిగా వదిలేశారని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అవసరాలు కనపడవా అని



ప్రశ్నించారు. మంజూరు చేసిన బీటీ రోడ్ల ను గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న మెచ్చ నాగేశ్వరావు ఆగిపోయిన బీటి రోడ్లను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడిచిన రోడ్లను పూర్తి చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. రోడ్లు కూడా పూర్తి చేయని దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. కొత్త పనులు తీసుకురాలేదు, పాత పనులు పూర్తి చేయలేదని పరోక్షంగా ఎమ్మెల్యేను విమర్శించారు. వేదిక మీద గొప్పలు చెప్పుకోవడం కాదు పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ రమేష్, దారా యుగంధర్, పార్కలగండి సర్పంచ్, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మయ్య,యార్లగడ్డ శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జీతాలలో కోత విధించడం అన్యాయం

**దమ్మపేట రూరల్ జూన్ 2 ప్రభాతవార్త :**



ఉద్యోగుల జీతాల్లో కోత విధించడం అన్యాయమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రావెల్లి రమేష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కు తెలియకుండా వారి జీవితాలను కోతవీధించడం న్యాయం కాదన్నారు. వారికి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సిపిఎస్ ఉద్యోగులకు ఇవ్వవలసిన వాటాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేస్తున్నారని, 140 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయిన ప్రభుత్వంలో ఏ విధమైన చలనం లేకుండా ప్రవర్తించడం శోచనియమన్నారు. ఇప్పటికైనా సంఘ నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి రెండు రోజుల్లో ట్రస్ట్ కమిటీని ఏర్పాటు చేసి మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ వాటాను ట్రస్టు ఎకౌంటు కు బదిలీ చేసి ఉద్యోగుల హెచ్ ఎస్ వాటా కింద నిలుపుదల చేసిన ఎకౌంటును బదిలీ చేయాలన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు ఉద్యోగస్తులు ఉన్నట్లయితే వారి కుటుంబం నుంచి ఇచ్చిన ఆప్షన్ మేరకు జీతం కటింగ్ చేసి మిగిలిన అమోంట్ తిరిగి ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.

## నేటి నుండి మూడు రోజుల పాటు సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు



**అశ్వారావుపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాజకీయశిక్షణా తరగతులు జూన్ 3, 4, 5 తేదీలలో నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన శిక్షణా తరగతుల వివరాలను వెల్లడించారు. బుధవారం ఉదయం 10 గంటలకు పార్టీ పతాకావిష్కరణ అనంతరం తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు పార్టీ జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు ప్రతినిధులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతుల్లో మొదటి రోజు "జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయాలు" అనే అంశంపై రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, "హిందూత్వ మతోన్మాదం ప్రతిఘటనా పద్ధతులు" అనే అంశంపై రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి, అర్జున్, మండల కార్యదర్శి సోడెం ప్రసాద్, మండల కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు మడకం గోవిందు, మడిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**అశ్వారావుపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త:**



మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలో ఉన్న వెంకమ్మ చెరువు వరద కాలువను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు భద్రత, వరద నీటి ప్రవాహం, కాలువసామర్థ్యం, రైతులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు. వెంకమ్మ చెరువు ఈ ప్రాంత వ్యవసాయానికి కీలకమైన నీటి వనరుగా నిలుస్తుండటంతో పాటు రామన్నగూడెం, పరిసర గ్రామాల రైతులకు సాగునీటి అవసరాలను తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చెరువులో నీటి నిల్వలు పెరిగిన పరిస్థితిలో వరద కాలువ సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్న విషయాన్ని మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. కాలువ వెడల్పు, లోతు, నీటి ప్రవాహ మార్గం, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అవరోధాలు ఉన్నాయా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించడం, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే చెట్లు, పొదలను తొలగించడం, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టడం వంటి చర్యలను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సాగునీటి వనరుల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, కాలువల ఆధునీకరణ ద్వారా గ్రామీణ వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే సమయంలో గ్రామాలు, పంట పొలాలకు ఎలాంటి నష్టం జరగకుండా వరద కాలువలు సమర్థవంతంగా ఉండాలని, అందుకోసం అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని చెరువులు, కాలువలు, సాగునీటి వనరుల అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పరిశీలన సందర్భంగా స్థానిక రైతులు, గ్రామస్తులు తమ సమస్యలను మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతు నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలోని కార్పెంటర్ కాలనీ నందు గతంలో విద్యుత్ ప్రమాదంలో అకాల మరణం చెందిన రంగు కోకిల భర్త భాను కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఐదులక్షల రూపాయల ఎక్స్ గ్రేషియ చెక్కును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నేపథ్యంలో వారి చిత్రపటానికి ఎమ్మెల్యే జారె పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు, చిన్నశెట్టి యుగంధర్, అన్నవరపు నాగేంద్ర, వార్డు మెంబర్లు పోలమ్మ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**దమ్మపేట రూరల్ జూన్ 2 ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తాహసిల్దార్ రామ్ నరేష్ జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి,మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చినశెట్టి యుగంధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, గట్ల సర్వేశ్వరరావు, కందులు వెంకటేశ్వరరావు, కృష్ణ, సిపిఎం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ కార్యాలయంలో... సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి ,సొసైటీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**డిసిసి బ్యాంక్ వద్ద...** డిసిసి బ్యాంకు వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేనేజర్ రూప జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు రైతులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల జీతాలలో కోత విధించడం అన్యాయం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రావెల్లి రమేష్ దమ్మపేట రూరల్ జూన్ 2 ప్రభాతవార్త :ఉద్యోగుల జీతాల్లో కోత విధించడం అన్యాయమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రావెల్లి రమేష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కు తెలియకుండా వారి జీవితాలను కోతవీధించడం న్యాయం కాదన్నారు. వారికి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సిపిఎస్ ఉద్యోగులకు ఇవ్వవలసిన వాటాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేస్తున్నారని, 140 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయిన ప్రభుత్వంలో ఏ విధమైన చలనం లేకుండా ప్రవర్తించడం శోచనియమన్నారు. ఇప్పటికైనా సంఘ నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి రెండు రోజుల్లో ట్రస్ట్ కమిటీని ఏర్పాటు చేసి మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ వాటాను ట్రస్టు ఎకౌంటు కు బదిలీ చేసి ఉద్యోగుల హెచ్ ఎస్ వాటా కింద నిలుపుదల చేసిన ఎకౌంటును బదిలీ చేయాలన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు ఉద్యోగస్తులు ఉన్నట్లయితే వారి కుటుంబం నుంచి ఇచ్చిన ఆప్షన్ మేరకు జీతం కటింగ్ చేసి మిగిలిన అమోంట్ తిరిగి ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



**దమ్మపేట రూరల్ జూన్ 2 ప్రభాతవార్త :**

కొద్దికాలం క్రితం విద్యుత్ షాక్ తో రంగు కోకిల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ : 5 లక్షల చెక్కును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి,మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వైరా వార్త

### వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో
# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు**

వైరా టౌన్ జూన్ 2 (ప్రభాతవార్త)

వైరా నియోజక వర్గం వైరా కొనిజర్ల ఏనుకూరు మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సారంగపాణి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ స్ఫూర్తితో పోరాటం నిర్వహించి రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతుందని పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, వ్యవసాయ శాఖ ఏడి కరుణ శ్రీ, సిఐ వెంకటప్రసాద్, ఎస్ఐ రామారావు, సూరజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు, మండల అధ్యక్షుడు సేలం వెంకట నర్సి రెడ్డి, సీతారాములు గంగారావు, ఏదునూరు సీతారాములు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

వైరా టౌన్ జూన్ 2 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని వైరా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు బాణాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సీనియర్ రాజకీయ నాయకులు వర్తక సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు తో కలిసి ఎగరవేశారు.అనంతరం బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూఎన్నోఅవమానాలు, అవహేళనలు, కుట్రలు చేసినా కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ జ్వాలగా మారి లక్షల మందిని పోరాట సైన్యంగా తీర్చిదిద్ది తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిందు.అప్పటి లక్ష్యం రాష్ట్ర సాధన. ఇప్పటి లక్ష్యం తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటం అని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ కఠోర దీక్షలో బాగస్వాములయ్యారు. కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుమళ్ళ కృష్ణమూర్తి,మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ లాల్ మహమ్మద్, కామినేని శ్రీనివాసరావు, అప్పాం సురేష్, సక్కుబాయి, దారేల్లి పవిత్ర కుమారి, ఏదునూరి శ్రీనివాసరావు, భట్ట భద్రయ్య, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి శివ,నూకల ప్రసాదు, కందుల ఓంకార్,నూకల వాసు, మిట్టపల్లి కిరణ్ కుమార్, పారు పల్లి నాగం, కోసూరి రామకృష్ణా,తిరుపతి శ్రీను, అయినాల కనకరత్నం,బందారు శ్రీను, దాసరి శ్రీనివాసరావు, మదుపల్లి కృష్ణా, వేముల రవి ,నల్లగొండ నాని,నల్లమోతు లక్ష్మీనారాయణ, మన్యం సత్యానందం,మాదినేని లక్ష్మణ్, దొంతేబోయిన చింతయ్య. మాచర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకో

**పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదు**

**కాంగ్రెస్ పార్టీని ని విమర్శించే స్థాయి నీకు లేదు**

**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

వైరా టౌన్ జూన్ 2 (ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని జనం ఆదరించడం లేదని గమనించి.తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రాంతీయ వాదనలతో అలజడి సృష్టించాలని. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమీషాలు రాసిచ్చిన స్క్రిప్టును చదివినంత మాత్రాన తెలంగాణ ప్రజలు పవన్ కళ్యాణ్ ను నమ్మరని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తీర్చిన ఘనత శ్రీమతి సోనియా గాంధీకి దక్కుతుందని తెలంగాణ ప్రజలు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ పిచ్చి పుట్టి ఇక్కడ ప్రజలు సమస్యలతో సతమవుతున్నారని. నెపంతో బిజెపి పవన్ కళ్యాణ్ నో హీరోగా భావించి నరేంద్ర మోదీ, అమీషా డైరెక్షన్లో కాంగ్రెస్సు ముక్తభారత్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రానివ్వకుండా ప్రయత్నం చేద్దామనే ఉద్దేశంతో ఇటువంటి నాటకాలకు తెర లేపుతున్నారని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నీది కాదు అని, తెలంగాణ ప్రజలు అంత పిచ్చి వారు కాదని అన్ని గమనించి సరైన సమయంలో మంచి బుద్ధి చెప్తారని ఆయన ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ కు నిజంగా ప్రేమ ఉంటే దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పక్షపాత ధోరణి పై పోరాడి దక్షిణాది రాష్ట్రాలకు రావాల్సి న అన్ని ఆర్థిక వనరులను ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సి న నిధుల వాటా పై మాట్లాడాలని ప్రజలు అన్ని గమనిసున్నారని. పిచ్చిపిచ్చిగా అరుపులు కేకలు వేసి ఊగిపోతే తెలంగాణ ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు వరికోర్ల వీరభద్రంగ్రామ కార్యదర్శి అనూష సర్పంచ్ పూసం ఎల్లయ్య గవైస్ సర్పంచ్ కందుల శ్రీనివాసరావు వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, గ్రామ పెద్దలు చెరుకూరి వెంకటయ్య గుడిపూడి నర్సయ్య చెరుకూరి రామారావు గారు, చెరుకూరి కృష్ణ మూర్తి సాయిన్ని తిరుపతయ్య జక్కుల రంజిత్ భూక్యా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్ రైజ్ సంస్థ ద్వారా సత్కారం

వైరా రూరల్ జూన్ 2 (ప్రభాతవార్త)



వైరా మండలం పాలడుగు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో అభినందించి. మొదటి స్థానం సాధించిన జే. ఇందు కు రూ. 5000 లు, రెండవ స్థానం సాధించిన టీ. సుహాసిని కి రూ. 4000 లు, మూడవ స్థానం సాధించిన యం.నవ్య కు రూ 3000 లు నగదు రూపంలో ప్రోత్సాహం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లూరు మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటే పిల్లల మానసిక వికాసానికి దోహదం చేస్తుంది అని అన్నారు, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాలడుగు సర్పంచ్ నరసింహా రావు, కార్యదర్శి కిరణ్, సన్ రైజ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, సంస్థ ప్రతినిధి,బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, శోభన్ బాబు,పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదారంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవ వేడుకలు సింగరేణి మండలం మాదారం గ్రామం లో ఘనంగా నిర్వహించారు. మాదారం గ్రామ, సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం లో జాతీయ పతక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తి తో తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అర్హులైన అందరికి వివిధ సంక్షేమ పథకాలు అందించి సంక్షేమం అభివృద్ధి సమంగా చేస్తుందని,చెప్పారు. రాజకీయాల కతీతంగా పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా అని అన్నారు. వార్డుల వారీగా గుర్తించిన సమస్యలను కార్యాచరణ ప్రణాళిక కనుగుణంగా పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్ పంచాయితీ సిబ్బంది, అంగన్వాడీ,ఆశ సిబ్బంది,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేకులగూడెం పంచాయతీలో సామూహిక గృహప్రవేశాలు

**పేదల సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం**

**కాంగ్రెస్ నాయకులు ఐలయ్య సర్పంచ్ వీరస్వామి**

కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల మదిలో స్థాయిగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి అన్నారు సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీమల వారి గూడెం లో నల్లమోతు రవీందర్ వందన దంపతులు చీమల వారి గూడెం గ్రామంలో ఇరువ రమాదేవి రామకృష్ణ చింత సీతమ్మ రాఘవులు రేకులగూడెం గ్రామంలో లోయ యశోద శ్రీనివాసరావు సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏవంత రెడ్డి స్థానిక శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు నేడు ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్ గద్దం వెంకటేశ్వర్లు బుర్ర స్వామి మధ్య బోయిన కోటయ్య వెంకట నరసయ్య కృష్ణ సర్పయ రాణి శ్రీలత కళావతి నరసింహారావు



# రెండో విడత ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ పాలనలోనే పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పట్టాల పంపిణీ కార్యక్రమం మండలంలోని రుద్రాక్ష పెల్లి, యాతాలకుంట, సదాశినిపాలెం, గంగారం, గ్రామాలకు చెందిన పేద కుటుంబాల వారికి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ మొదటి దశలో నియోజకవర్గంలో 3500 ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. మొదటి దశలో ఇచ్చిన ఇళ్లలో నిర్మాణంలో రాష్ట్రంలోని సత్తుపల్లి నియోజకవర్గం మొదట స్థానాల్లో నిలిచిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు రెండో విడత ఇళ్ల కార్యక్రమం పంపిణీ చేస్తామని ఇటీవల సత్తుపల్లిలో ప్రకటించారని దీనిలో



భాగంగా ఈరోజు పై గ్రామాలకు ఇళ్ళపట్టాలి ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవారపు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్స్ మట్ట దేవ జ్యోతి, విరువాడ అపర్ణ నాగభూషణం, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు అధికారులు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.




# నందునాయక్ అరెస్టు విడుదల....

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త :**




సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వల్లఎన్టీఆర్ కాలనీ ఇల్లు దెబ్బతిన్న ఇళ్లను యజమాన్యం కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కొత్తగూడెంలో జరిగే ధర్నాకు పిలుపు ఇచ్చిన నందు నాయక్ ను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి అనంతరం విడుదల చేశారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం బాంబ్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లను కట్టించి ఇవ్వాలని లేనియెడల న్యాయం జరిగే వరకూ దశల వారి ఉద్యమం చేస్తామని నందు నాయక్ హెచ్చరించారు.

# అగ్నికి ఆహుతైన ఇల్లు రోడ్డున పడ్డ కుటుంబం

## - అగ్నిబాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీలోని సింగరేణి ప్రాజెక్ట్ ఆఫీస్ రోడ్లో వెంగలరావు కాలనీ లో నివసిస్తున్న షేక్ బి బి రెహమాన్ ఇల్లు మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా బూడిద అవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఆ సమయంలో వారు సమీప బంధువుల ఇంట్లో ఉండటంతో ప్రాణం నష్టం జరగకుండా ఇంట్లోనే ఉన్న విలువైన సామాగ్రి సర్వం అగ్నికి ఆహుతి అయ్యి కట్టు బట్టలతోరోడ్నపడ్డారు. ప్రమాదవ శాత్తు ఇల్లు పూర్తి గా దగ్ధం ఐనా కుటుంబం కు అండగా నిలిచినసత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు అగ్ని ప్రమాదం జరిగిన బాధితుని ఇంటికి వెళ్లి జరిగిన తీరును షేక్ బిబి రెహమాన్ అడిగి తెలుసుకుని వారికి నిత్యవసర సరుకులు బియ్యం దుప్పట్లో గిన్నెలో ప్లేట్లు కూరగాయలు వీటితో పాటు 5000 రూపాయలు నగదును ఎమ్మెల్యే దంపతులు బాధిత కుటుంబానికి అందించారు. తాసిల్దార్



కుందూరు లక్షి ్మ, కమిషనర్ కే నరసింహముతో మాట్లాడి అగ్ని బాయితునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ వైస్, చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మొరిశెట్టి సాంబశివరావు, వెంగళరావు కాలనీ కాంగ్రెస్ నాయకులు భాస్కర్, మురళి రెడ్డి, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...

## - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి పట్టణంతోపాటు, మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు ,స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో మంగళవారం జెండాలు ఎగరవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ రాష్ట్ర అవతరణ వేడుకల కార్యక్రమాలు పలుచోట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పాల్గొని జండా ఆవిష్కరించారు. రింగ్ సెంటర్ లోనే అమరవీరుల స్థూపంవద్ద, మున్సిపల్ కార్యాలయంలోని వంద అడుగుల జాతీయ జెండాను, కార్యాలయంలోని జాతీయ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ కుందూరు లక్షి ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల్లో బ్రేక్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఏసీపీ కార్యాలయంలో, ఏసిపి వసుంధర యాదవ ఐపిఎస్, పోలీస్ స్టేషన్లో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కిరణ్ కుమార్, శాఖ గ్రంథాలయంలో మల్లికార్జున్, తదితర కార్యాలయాల్లో అధికారులు జండాలను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. సింగరేణిలో....తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనులలో మంగళవారం మువ్వన్నెల జెండాలు ఎగరవేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జేవియర్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి సునీల్ వర్మ, జే వి ఆర్ సి హెచ్ పి లో, డీజీఎం సోమశేఖర్, లో నవ్వన్నది జెండాలు ఎగరవేసి ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకున్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాలు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



# ఈ నెల 4న జేవిఆర్ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ సన్నాహక సమావేశం...

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:**

నియోజకవర్గకేంద్రమైనసత్తు పల్లెలో 1976లో స్థాపించబడిన జేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దినదినాభివృద్ధి చెందుతూ 50 వసంతంలోకి అడుగు పెట్టింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలకు స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఈ నెల 4న స్వర్ణోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్,పూర్వ విద్యార్థి సంఘం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గత 50 సంవత్సరాల నుండి కళాశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని స్వర్ణోత్సవ




నిర్వహణకు తగు సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా పూర్వ విద్యార్థి సంఘం కోరడం జరిగింది.

# క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు...

## - ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:**







తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆనాడు పోరాటాల్లో పాల్గొన్న ఉద్యమ కారులకు, వివిధ పార్టీలకు చెందిన ఉద్యమ పోరాట వీరులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఈ సందర్భంగా ఘనంగా శాలువాలతో సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. సన్మానించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, సిపిఐ మాస్ లైన్ పార్టీ ఏ శరత్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మధుసూదన్ రాజు, తదితర పోరాట ఉద్యమకారులను రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సన్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమఆనందబాబు,మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమలపాష, సుమలత వేణు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు , కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, చల్లగుల్ల నరసింహారావు, మొరిశెట్టి సాంబశివరావు, మురళి రెడ్డి, పింగళి సామేలు, పలువురు కాంగ్రెస్కు నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్తః**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి నందు వివిద ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, సంస్థల లోను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు



అమార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు జాతీయ జండాను ఎగురవేసారు. మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు



మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ నందు గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగుర వేసారు. ఇక్కడి పోలీస్ స్టేషన్ నందు పి.సంతోష్, స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు సిఐ రమేష్, ఎస్.ఎస్.పి సబ్ డివిజన్ కార్యాలయంల వద్ద డిఈ మన్మధరావు జాతీయ పతాకాలను ఎగురవేసారు. అంతేకాక, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, చెన్నారం, బోదులబండ, ముటాపురం పిఏసిఎస్ సొసైటీల నందు ఆయా సొసైటీల చైర్మన్ లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తీగ రమణయ్య, తన్నీరు సత్యనారాయణ, వందనపు



నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, బాగం హేమంతరావు జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగుర వేసారు. అలాగే, అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ సర్పంచులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అనంతరం అందరికి మిఠాయిలను పంపిణీ చేసారు.

# తెలంగాణ ఉద్యమకారులు అందరికి పెన్షన్ ఇవ్వాలి

**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారులు అందరికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఎగురవేశారు. అనంతరం, జరిగిన సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు



తెలంగాణ ఉద్యమ కారులకు అనేక వాగ్దానాలు చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను మర్చిపోయారని గుర్తు చేశారు. వాగ్దానాలు నెరవేర్చకుండ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కొరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలు జరుపుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, మండల అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం మండల ఉపాధ్యక్షులు పురాణ దివాకర్, నాయకులు కొండా హర్షవర్ధన్, కందరబోయిన వెంకటరమణ, అల్లు కృష్ణారావు, కందరబోయిన గోపి, కొదమగుంట్ల స్వామిదాస్, బానోత్ శ్రీనివాస్, రావెళ్ల మురళి, దేశబోయిన వేణు ఎలిగేట్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటు అంబేద్కర్ చలువే..

**కూసుమంచి, జూన్ 2 (ప్రభాతవార్త) :**

అంబేద్కర్ మహనీయుడు ముందుచూపుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభలో తెలంగాణా ప్రాంత



సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నపటికీ ప్రపంచ మేధావి, భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాది వేసిన, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారం ఐనదని వివరించారు. చిన్నరాష్ట్రాలవల్లనే అనేక లభాలుంటాయని ఆనాడే పొందుపరిచారన్నారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, ఆడేపు మధు, మంద చంద్రశేఖర్ గౌడ్, గుండా విజయ్ పాల్ రెడ్డి, కరాటే శివ, నాగరాజు, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు..

## తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో జాతీయజెండా ఎగురవేసిన అధికారులు

**కూసుమంచి, జూన్ 2 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీ సైదులు జాతీయజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించడానికి ఎందరో యువకులు, ఉద్యోగులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరవీరులైనారని తెలిపారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో యువత ఎంతో ఇబ్బందులకు గురైనారని, తెలంగాణ ఏర్పాటైనంక నీళ్ళు, నిధులు, నియామకాలలో న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ జాతీయజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ అమరుల స్వప్నంగా మిగిలిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ సాధనతో రాష్ట్రంలో అన్ని వనరులు తెలంగాణ ప్రజానీకానికే అందుతున్నాయని తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి, రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా ప్రతిభా పురస్కార సన్మానం



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**

పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో నేలకొండపల్లి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం నేలకొండపల్లి నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మెమెంటోలను అందజేసి ఘనంగా ప్రతిభా పురస్కార సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, కార్యదర్శి గేల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, గురుకుల బాలికల పాఠశాల హెచ్ఎం శ్రీలత, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు ఏటుకూరి వెంకట రామారావు, కనపర్తి కోటేశ్వరరావు, మానుకొండ దుర్గారావు, వల్లంచెట్ల భాస్కరరావు, వేల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, దేవరశెట్టి లక్ష్మణరావు, సిహెచ్. భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టియుజేఏసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావుకు ఘనంగా సన్మానం



**నేలకొండపల్లి జూన్ 2 ప్రభాతవా ర్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కొత్త కొత్తూరు గ్రామం నందు తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని టియుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు ఎగరవేశారు. అనంతరం, టియుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావును తెలంగాణ ఉద్యమకారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టియుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమించిన ఉద్యమకారులకు నెలకు రూ. 25వేలు పింఛన్ సదుపాయం కల్పించాలని, 250 గజం స్థలం, ఉచిత రైలు పాస్, ఉచిత బస్సు పాస్ ఇవ్వాలని, తామ్రపత్రం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో టియుజేఏసీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మందడి వేంకటేశ్వరావు, తీగ రాములు, గుగులోత్ ఆంజనేయులు, సూరేపల్లి జ్ఞానరత్నం, కాకుమాని మల్లికార్జునరావు, సూరగని చిన్న యాకయ్య, మేకల వెంకటేశ్వర్లు, కార్లపూడి కోటయ్య, బానోత్ మోహన్, గుగులోత్ నాగేశ్వరావు, చింతల మధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హద్దులు దాటిన అవినీతి

**భ్రష్టు పట్టిన దమ్మపేట రెవెన్యూ**

**వందలకోట్ల ఖరీదైన భూముల అక్రమ మార్పిడి**

**బరితెగించి మరీ పార్టేషన్లు**

**ఓ వివిపి అనుచరుడి ఫైళ్ళు సిద్ధమంటూ వార్తలు**

**హైవేపైని అమ్మకానికి రాచబాటలు**

**దొంగ మ్యుటేషన్లకు భారీ కుట్ర**

**రూ.6కోట్ల భూముల మ్యుటేషన్లకు సమావేశాలు**






అశ్వారావుపేట/ప్రభాతవార్త

దమ్మపేట మండల రెవెన్యూలో చెలరేగిపోతున్న అవినీతి.,అక్రమాలూ.,అరాచకాలూ.,ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ మండలంలోనూ మనకు కనిపించదు. వందల కోట్ల విలువైన సాగు భూముల అన్యాయపు యాజమాన్య హక్కుల మార్పిడి ఇక్కడ నిత్యకృత్యం. 1/70 సవరణల నిబంధనలు కఠినంగా ఉన్నా ఇక్కడ పనిచేసే ఏ తహశీల్దారూ ఖాతరు చేయరు. యదేచ్ఛగా వాటిని ఉల్లంఘించి.,గిరిజనేతరుల మధ్యన భూయాజమాన్య హక్కులు బదలాయించి పారేస్తారు. పట్టాదారు బతికున్నా చచ్చారని సెల్ఫ్ డిక్లరేషన్ తీసేసి మరీ "వారసత్వ" మార్పిడి చేస్తారు. లేదా భూభారతి నిషేధించినా ఏదో సందుచూసి "పార్టేషన్లు" నడిపిస్తారు. 2018 సంవత్సరం నుంచీ మొదలైన ఈ అరాచకం.,ఇప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. ఆకినేపల్లి సంక్షోభానికి సంబంధించి నేరుగా లోకాయుక్తే జిల్లా కలెక్టర్ నివేదిక మీద తీవ్ర అసహనాన్ని ప్రదర్శించిందంటే మరి ఇంతకన్నా అరాచకం ఇంకేముంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ఏజన్సీలో "రాజీలు పడ్డారని" కలెక్టర్ నివేదించడంతో ఈ దుస్థితి ఏర్పడింది. నిజానికి ఏజన్సీలో ఈ వెసులుబాటు లేదుకదా. గిరిజనేతరుల మధ్యన 1970 ఫిబ్రవరి 3 వ తేదీ తరువాత ఎలాంటి క్రయవిక్రయాలూ చేయకూడదు. ఒకవేళ ఈవిధంగా ఎవరైనా పట్టా భూములను ఇతరులకు సాదా డాక్యుమెంట్ ద్వారా విక్రయిస్తే.,ఆ కాగితం బయట పడితే అమ్మినవారికీ అటు కొన్నవారికీ కాకుండా.,తక్షణం ఆ లావాదేవీని హోల్డ్‌లో పెట్టి ఎల్‌టిఆర్ కేసు నమోదుచేసి ప్రభుత్వం భూమిని స్వాధీనపరచుకోవాల్సి ఉంటుంది. చట్టం ఇంత పగడ్బందీగా ఉంటే.,ఈమధ్యన కూడా దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో కనీస భయభక్తులు లేకుండా రెవెన్యూ సిబ్బంది సిగ్గూ ఎగ్గూ వదిలేసినట్లు ఆరోపణలున్నాయి. ఓ బాధిత రైతు ప్రభాతవార్తకిచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదులో ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పారు. తన పేరిట ఉన్న ఆరెకరాల భూమిని., కనీసం తనకు తెలియకుండా "పార్టేషన్" మాద్యుల్లో తన కుటుంబానికి చెందని ఇతరులెవరికో మార్చినట్లు ఆయన ఆందోళన పడుతున్నారు. ఇతే నిజమైతే జిల్లా కలెక్టర్‌కి తాను నేరుగా ఆధారాలతో సహా ఫిర్యాదు చేసి.,ఇందుకు కారకులైన రెవెన్యూ వారిపై చర్యలు కోరతానన్నారు. ఈ వ్యవహారం రోజురోజుకూ రోడ్డున పడుతున్నది. 1/70 అమలు ఉన్నంత మాత్రాన గిరిజనేతర సన్నచిన్నకారు రైతులు కూడా సుఖంగా జీవించాలి. అవసరార్థం నిబంధనలను కాస్త అటుఇటుగా మార్చినా ఫర్వాలేదు. చట్టం వేరు ధర్మం వేరు. ఐతే ఈ దమ్మపేట మండలంలో వచ్చిన చిక్కల్లా ఏమంటే కోట్లకు పడగలెత్తిన వారు మాత్రం ఎకరాకి లక్షలు లంచాలుగా ఇచ్చి దొంగ మార్పిడిలు చేయించుకుంటున్నారు. సామాన్య గిరిజనేతర రైతులకు మాత్రం న్యాయం జరగడంలేదు. ధనవంతులతో సమానంగా వీళ్ళూ లంచాలు ఇచ్చుకోవాలంటే అంత స్థోమత ఉండటంలేదు. దీంతో వీరి పనులు పెండింగ్‌లో ఉంటున్నాయి. కళ్ళముందు డబ్బున్నవాళ్ల రికార్డులు దర్జాగా తీసుకుపోతుంటే ప్రతిఘటన మొదలవుతున్నది. ఈ పరిస్థితుల మధ్యన ఆ ఆరెకరాల వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి గిరిజన సంఘాల చేతికి చిక్కే ప్రమాదానికి చేరువవుతున్నది. ప్రతీ దానికీ గుట్టుమట్టు ఉండాలి. ఏదో చేసుకున్నారు. దాన్ని సామరస్యంగా సర్దుకుంటే అందరికీ మంచిది. లేకపోతే ఈ నిప్పు ప్రతీ ఒక్కరికీ చుట్టుకుంటుంది. ఆరెకరాల పార్టేషన్ నిజమే అయితే మాత్రం అందుకు బాధ్యులైన రెవెన్యూవారు తక్షణం స్పందించి పరిస్థితి చక్కదిద్దాల్సిన అవసరం ఉన్నది. ఇక్కడ అనుమానాలు ఎందుకు పెరుగుతున్నాయంటే.,ఈ ఆరెకరాల మార్పిడికి సంబంధించి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే.,వివరాలు ఇవ్వడానికి దమ్మపేట రెవెన్యూ భయపడి నిలువునా వణకుతున్నది.

### గణేష్‌పాడు ఫైల్స్

ఓ విఐపి కి ప్రధాన అనుచరుడిగా దశాబ్దాల కాలంగా పేరుబడ్డ ఓ గిరిజనేతర ప్రముఖుడు మరో గిరిజనేతరుని వద్ద భూమిని కొనుగోలు చేసినట్లు వార్తలు వెలువడుతున్నాయి. అది వారి వ్యక్తిగత అంశం. ఇందులో తప్పుపట్టే అర్హత ఎవరికీ లేదు. ఏజన్సీ కాబట్టి అమ్మినవారి మీద నమ్మకంతో చాలామంది ఆస్తులను కొనుగోలు చేస్తున్నారు. సాదా క్రయాలుగా ఉండిపోతున్నాయి. ఇక్కడిదాకా దోషం లేదు. కానీ ఈ అక్రమానికి దమ్మపేట రెవెన్యూ కొమ్ముకాసి దొంగతనంగా "పార్టేషన్" పేరిట యాజమాన్య హక్కులు ధారాధత్తం చేసేందుకు పెద్దఎత్తున సమాలోచనలు సాగుతున్నాయంటూ వస్తున్న వార్తలే ఆందోళన కలిగిస్తున్నాయంటున్నారు కొందరు సన్నచిన్న కారు రైతులు ఆరోపిస్తున్నారు. నిజంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో తహశీల్దార్ అంతకు తెగిస్తారా అంటే ఏమో చెప్పలేం. జరిగేవి జరిగిపోతున్నాయి. భూభారతిలో పార్టేషన్ విధానం లేకపోయినా.,మరి ఆరెకరాలు మార్చిపారేశారనే వివాదం రగులుతున్నది కదా. అది నిజమా కాదా అనేది మాత్రం ఇప్పటిదాకా ధృవపడలేదు. బహుశా ఇదంతా అనుమానమే అనే అభిప్రాయాలూ లేకపోలేదు. ఏది ఏమైనా తాజా ఫైళ్ళను అధికారులు ఏ మాత్రం ఆమోదించినా దీనిపై చాలా పెద్దపెద్దవాళ్ళ కళ్ళున్నాయి. అధికారుల ఉద్యోగాలకే ఎసరు వస్తుంది సుమా.

---

# గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**గ్రామ, వార్డు సభల్లో సంక్షేమ పథకాలు, ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలి**

**వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం పెంచాలి**

**జిల్లాలో గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం జూన్ 02, ప్రభాతవార్త

గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పర్యావరణ వారోత్సవాలతో పాటుగా గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు కార్యక్రమం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యావరణ కార్యక్రమాలతో పాటు ఈ సభలను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ, వార్డు సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్.ఐ.ఆర్ కార్యక్ర మంపై సమగ్ర వివరాలు తెలియ జేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిని కూడా గ్రామ సభలలో చర్చించాలని తెలిపారు. నాలుగు రోజుల వ్యవధిలో జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనిని సమర్థవంతంగా నిర్వహించటం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.గ్రామ సభలలో పంటల మార్పిడి విధానంపై వ్యవసాయ శాఖ విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎరువుల బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎరువుల నిల్వలు, డీలర్ల గోదాములపై నిరంతర తనిఖీలు నిర్వహించా లని, నానో యూరియా వినియో గాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాలని వివరించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మురుగు కాల్వల శుభ్రత, త్రాగునీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకం కార్యక్రమాలు, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై గ్రామసభలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలు ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు భద్రత, మొక్కలు నాటాడం, మహిళల భద్రత, పరిసర పరిశుభ్రత లపై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం అకాల వర్షాలు,వరదలు తదితర విపత్తులను ఎదుర్కో నేందుకు జిల్లాలు ముందస్తు సన్నద్ధతతో ఉండాలన్నారు జూన్ 4,6,8,10 తేదీలలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాలలో వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంతకు ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సి.వి. ఆనంద్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, సెర్ప్ కమీషనర్ దివ్య, తదితర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డీఆర్డీవో శ్రీరాం, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, వ్యవసాయ శాఖ అధికారులు డి.పుల్లయ్య, మధుసూదన్, సిపివో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకర విత్తనాలతో మంచి దిగుబడులు

**రైతు ప్రసాద్ మేనేజ్‌మెంట్ చేయకపోవడంతోనే నష్టం**

**విలేకర్లతో శ్రీకర సీడ్ కంపెనీ ఆర్గనైజర్ శివ**

**దమ్మపేట, జూన్ 2, ప్రభాతవార్త:**

శ్రీకర సీడ్ కంపెనీ విత్తనాలతో రైతులకు మంచి దిగుబడులు వచ్చాయని, రైతు దారా ప్రసాద్ మేనేజ్‌మెంట్ సరిగా చేయకపోవడంతోనే ఆయనకు దిగుబడి రాలేదని సీడ్ కంపెనీ ఆర్గనైజర్ భూబత్తుల శివ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మొద్దులగూడెంలో రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆర్గనైజర్ శివ మీడియాతో మాట్లాడారు. మండలంలోని ముద్దులగూడెం, గణేష్ పాడు, గట్టుగూడెం పరిధిలో మొత్తం 350 ఎకరాల్లో శ్రీకర విత్తన కంపెనీలో సాగు చేయడం జరిగిందన్నారు. 350 ఎకరాల్లో సాగు చేసిన ప్రతి ఒక్క రైతుకు పంట బాగా పండిందని ఇదే క్రమంలో రైతులకు అందరికీ కంపెనీ తరపున పేమెంట్లు కూడా సక్రమంగా అందాయన్నారు. దారా ప్రసాద్ అనే వ్యక్తికి 10 ఎకరాలు (వినాయకపురంలో 5 ఎకరాలతో కలిపి) ఇస్తే, అతను సరిగ్గా పని చేయక, నీరు కట్టక, మందులు వేయక మేనేజ్మెంట్ లోపంతో నష్టపోయాడని అన్నారు. అతను కేవలం 4.5 ఎకరాలే ఇచ్చారని తప్పుడు సమాచారం ఇస్తూ, వినాయకపురంలో కనీసం 500 కేజీల దిగుబడి



కూడా రాలేదని చెబుతున్నారన్నారు. అతను మేనేజ్మెంట్ సరిగ్గా చేయకపోవడం వల్ల గడ్డి పెరిగిపోయిందని దీనివల్ల కంపెనీకి రూ.3 లక్షల దాకా బాకీ పడగా పెద్దమనుషుల సమక్షంలో ఆ డబ్బును రెండు రోజుల్లో కడతానని చెప్పి, ఇప్పుడు ఆ డబ్బు అడిగినందుకు పంట పండలేదంటూ కంపెనీపై నిందలు వేస్తున్నారని ఆర్గనైజర్ వివరించారు. ఈ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే ముద్దులగూడెం, గణేష్ పాడు, గట్టుగూడెం పరిధిలోని దాదాపు 30 మంది రైతులను నేరుగా విచారించవచ్చని అన్నారు. కేవలం ఇలాంటి "నకిలీ రైతుల" వల్ల వచ్చే ఏడాది కంపెనీ పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడుతుందని, దీనివల్ల నిజమైన రైతులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రా ఆర్గనైజర్‌తో కూడా ఇతను ఇలాగే గొడవ పడి డబ్బులు గుంజినట్లు తెలిపారు.

**బాగా పండింది: రైతు రామారావు:**

నేను 20 ఎకరాల్లో శ్రీకర కంపెనీ సీడ్‌తో సాగు చేశానని బాగా వండిందని 5 టన్నుల కాడకి దిగుబడి వచ్చినట్లు రైతు వాడపల్లి రామారావు తెలిపారు. తనని కంపెనీ ఏ సమయంలోనూ ఇబ్బంది పెట్టలేదని మొక్కజన్న విరిచిన 15రోజుల్లో డబ్బులు ఇచ్చేశారని రైతు పేర్కొన్నారు.



**ఎకరానికి 5టన్నుల దిగుబడి వచ్చింది రైతు నక్క అప్పారావు:**



మొద్దులగూడెం గ్రామానికి చెందిన తాను శ్రీకర సీడ్ కంపెనీ మొక్కజొన్నను సాగు చేయగా ఎకరానికి 5 టన్నుల వరకూ దిగుబడి వచ్చిందని మా ప్రాంత రైతులందరికి మంచి దిగుబడులు వచ్చినట్లు రైతు నక్క అప్పారావు పేర్కొన్నారు. కంపెనీ వారు ప్రతీ ఎకరానికి రూ.70వేల వరకూ పెట్టుబడి పెట్టగా అన్ని సక్రమంగా జరిగాయన్నారు. ఈ ఏడాది కూడా తాము అదే సీడ్ కంపెనీ పెడతామని రైతు తెలిపారు.

# అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి..

**కూసుమంచి, జూన్ 2 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలో గతంలో అధికవర్షాలకు వరదలు రావడంవల్ల జరిగిన నష్టం గమనంలో ఉంచుకుని అధికారులంతా అప్రమత్తంగా ఉండి, కిందిస్థాయి సిబ్బంది నుంచి ప్రతిఒక్కరు అందుబాటులో ఉండాలని తహాసీల్దార్ డీ సైదులు, ఎంపీడీవో జశ్వంత్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం మండలసమాఖ్య కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన వరదల నివారణ చర్యల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ముందస్తుగా ఏప



గ్రామాలు వరద ముప్పు ఉందో ఆగ్రామాలలో తీసుకోవాలసిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అప్పుడే నష్టం నివారించవచ్చని తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ..గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ముందస్తుగా గుర్తించి కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పాత ప్రహరీలు, కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లు, భవనాలు, కార్యాలయాలను ముందస్తుగా గుర్తించాలన్నారు. శిథిల భవనాలలో ఎవరైనా నివాసం ఉంటే వారిని ముందస్తుగా అప్రమత్తంచేయాలని కోరారు. ఆవిధంగా చేసి వర్షాకాలం వచ్చే వరదల వల్ల జరిగే నష్టాన్ని నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీఎం అలసత్వం..ఎగరని జాతీయజెండా

**కూసుమంచి మండల సమాఖ్యలో రాష్ట్ర అవతరణ వేడుకలు జరపని వైనం**

**జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఉద్యమకారులు, నాయకుల డిమాండ్**

**కూసుమంచి, జూన్ 2 (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా అంగరంగ వైభవం జరుగుతుంటే కూసుమంచి మండల జీవన జ్యోతి మహిళ సమాఖ్య(ఐకెపి) కార్యాలయంలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఏపీఎంగా పూర్తి స్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్న రాయల శ్రీనివాస్ విధి నిర్వహణలో బద్ధకమో, బాధ్యతారాహిత్యమో ఏమో జాతీయ జెండాను ఎగరవేయడంలో అలసత్వం వహించారు. మంగళవారం(జూన్ 02) రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎందరో అమరవీరుల బలిదానాలు, ప్రాణ త్యాగాలు, ఉద్యమకారుల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో జాతీయ జెండాను ఎగరవేయకపోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన అనేక మంది ఏపీఎంలు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవంతో పాటుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కానీ ఇటీవల ఏపీఎం గా వచ్చిన రాయల శ్రీనివాస్ మేము జూన్ 02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించమని బహిరంగంగానే చెప్పటం విస్మయం కలిగిస్తుంది. ఇది ఇలాగ ఉండగా ఎంపీడీఓ కార్యాలయంలో, తహాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ వేడుకలకు కూడా ఏపీఎం హాజరుకాకపోవడం గమనార్హం.

**చర్యలు తీసుకుంటాం : డీఆర్డీఏ పీడీ శ్రీరామ్**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయని విషయం పై



ఖమ్మం డీఆర్డీఏ పిడి శ్రీరామ్ ను చరవాణిలో వివరణ కోరగా మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విచారణ చేపట్టి ఏపిఎం పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి..**

బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డినీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రాణాలర్పించి, కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరణాన ఐకెపి కార్యాలయం ఏపీఎం జాతీయ జెండాను ఎగరవేయకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఇంచార్జీ ఏపిఎం పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కోరారు.



## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట అర్బన్, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆరఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. గత పదేళ్లలో బీఆరఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు గుప్పించారు. ఎన్నటికైనా తెలంగాణకు గులాబీ జెండా మాత్రమే శ్రీరామ రక్ష అని మళ్ళీ కెసిఆర్‌ని ముఖ్యమంత్రిని చేసేదాక ప్రతి ఒకరు మరింత కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారామస్వామి, జూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి, యుఎస్ ప్రకాశ్ రావు, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి: మాస్‌లైన్ డిమాండ్



**అశ్వారావుపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:**

రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బచ్చువారిగూడెం పంచాయతీ పరిధిలోని ప్రాజెక్టు, రేగడిగుంపు గ్రామాల్లో నాగేశ్వరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజులు మాట్లాడారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఐయుకేఎస్) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జూన్ 1 నుండి 8 వరకు దేశవ్యాప్తంగా రైతు సమస్యలపై నిరసనలు, కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. రైతులకు ఎక్కడా నకిలీల బారిన పడకుండా కల్తీ లేని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను ప్రభుత్వం అందించాలని, వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా విత్తనాలను తక్షణమే సరఫరా చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంగాల చిన్న వంగరావు, పూసం శారద, దుర్గారావు, జెట్టి భీమరాజు, జెట్టి లక్ష్ముడు, ఆశి ముత్తమ్మ, పులి సుజాత, కొమరం ముత్తమ్మ, కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 02 :



మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలుమంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, రాజకీయ పార్టీలు, యూనియన్లు, అసోసియేషన్ల + కార్యాలయాల్లో ఆయా పార్టీల, అసోషియేషన్ల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో +పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నరేష్, మణుగూరు పోలీస్టేషన్ లో సీఐ నాగబాబు, కోర్టు ఆవరణంలో మెజిస్ట్రేట్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో వెంకటేశ్వర్లు , మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసాద్, జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్న, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ లు జాతీయ జెండాలు ఎగురవేశారు. సొసైటీ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు



సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు మంగీ వీరయ్య , బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మణుగూరు ఏరియా కార్మికసంఘాల కార్యాలయాల వద్ద ఆయా యూనియన్ల బ్రాంచ్ సెక్రటరీ లు, వైస్ ప్రెసిడెంట్లు జెండాలు ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పార్టీల, యూనియన్ల నాయకులు, ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.



# తాటివారిగుంపులో తీరిన నీటి తిప్పలు..

- ఎలకలగూడెం సర్పంచ్‌ల చొరవతో "బోరుబావి" ఏర్పాటు
- నిధుల కొరత ఉన్నా వెనకడుగు వేయని పాలకవర్గం
- ఉమ్మడిగా చర్చించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- వేసవి తీవ్రత వేళ హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 02;

మండల పరిధిలోని ఎలకలగూడెం గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న గిరిజన గ్రామం ఖితాటివారిగుంపుఖిలో ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ గుంపులో తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నప్పటికీ, గ్రామ పంచాయతీలో నెలకొన్న నిధుల కొరత కారణంగా నూతన నీటి వసతి కల్పించడంలో కొంతకాలంగా జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఎలకలగూడెం మాజీ సర్పంచ్ కలేటి నరసింహారావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన సర్పంచ్ కలేటి నాగమణి, ఉప సర్పంచ్ తోలెం భవాని ల తో కలిసి ప్రత్యేకంగా సమావేశమై ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించారు. నిధుల ఇబ్బందులు ఉన్నప్పటికీ, గుంపు ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రథమ కర్తవ్యంగా భావించి, ఉమ్మడి కృషితో కాలనీలో నూతనంగా బోరుబావి తవ్వించి నీటి వసతిని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కలేటి నరసింహారావు మాట్లాడుతూ. తాటివారిగుంపు కాలనీలో వేసవి కాలం వస్తే తాగునీటి కోసం గిరిజన సోదరులు, మహిళలు పడుతున్న ఇబ్బందులు మమ్మల్ని ఎంతగానో చలింపజేశాయి. పంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు తావులేకుండా, తాజా పాలకవర్గంతో కలిసి మాట్లాడి ఈ బోరుబావి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.



## - అన్ని ఆవాసాలనూ అభివృద్ధి చేస్తాం:సర్పంచ్ కలేటి నాగమణి

ఎలకలగూడెం పంచాయతీ పరిధిలోని ప్రతి గిరిజన గూడెం లలో,గుంపులలో మౌలిక వసతుల కల్పనకు మా పాలకవర్గం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోంది. తాటివారిగుంపు ప్రజల చిరకాల నీటి సమస్యను మాజీ సర్పంచ్ నరసింహారావు అనుభవంతో, అందరి ఉమ్మడి సహకారంతో పరిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లోనూ ఇదే విధమైన సమన్వయంతో గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు.

## - క్షేత్రస్థాయిలో బోరుబావి పనుల పరిశీలన

కాలనీలో బోరుబావి తవ్వే పనులను ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు దగ్గరుండి పర్యవేక్షి ంచారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో తమ గుంపునకు శాశ్వత ప్రాతిపదికన బోర్ వేయించి నీటి సౌకర్యం కల్పించడం పట్ల గిరిజన లబ్ధిదారులు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మౌలిక వసతుల కల్పన కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు మడకం శోభారాణి, బురఖా రాజు, మాజీ వార్డు సభ్యురాలు తాటి చిట్టెమ్మ, తాజా వార్డు సభ్యులు తాటి రామారావు, పోడియం అనసూర్యమ్మ మరియు తాటివారిగుంపు గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేంసూర్ సొసైటీలో రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ...

వేంసూర్,జూన్ 2,ప్రభాతవార్త:

మండల కేంద్రమైన వేంసూరు సొసైటీ నందు రైతులకు మంగళవారం రోజు రాయితీ పై పిల్లి పెసలు,పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల. సోమిరెడ్డి,వేంసూర్ సర్పంచ్ మొహమ్మద్. పక్రుద్దీన్,ఏవో రామ్మోహన్ రావు,ఏఈఓ రేష్మ,మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ అక్బరుద్దీన్,లింగపాలెం వైస్ సర్పంచ్ గన్నేని సురేష్,మల్లెలి నరసింహారావు,నున్నా రంగారావు, ప్రభాకర్,వెంకటేశ్వర రావు,గ్రామం లోని రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాధన కోసం అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

## - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,జూన్ 02:

ఖమ్మం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అమరవీరుల స్తూపం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అమరవీరులకు నివాళులు అర్పించారు. అమరవీరుల కుటుంబాలకి సన్మానం చేశారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగం మరువలేదని కొనియాడారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఎంతోమంది బలిదానాలు చేసి సాధించుకుంటే ఆనాడు రేవంత్ సోనియాను బలిదేవత అన్నాడు ఇప్పుడు తెలంగాణ దేవత అంటున్నాడని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అసలు కాంగ్రెస్ కాదు ఇది హైబ్రిడ్ కాంగ్రెస్ రెండు కళ్ల సిద్ధాంతంతో అన్ని పార్టీలతో రేవంత్ సంసారం చేస్తున్నారని ఆనాడు తెలంగాణ ఏర్పాటును అపహాస్యం చేసిన రేవంత్ రెడ్డి ఈనాడు అమరువీరులకు నివాళులు అర్పిస్తుంటే విడ్డురం అనిపించిందన్నారు. అమరవీరులకు 250గజాల స్థలం 10లక్షల రూపాయలు ఇచ్చిన ఇళ్ళు కట్టిస్తాం అన్నారు వారు కట్టించిన వాటితో తెలంగాణ నిండిపోయింది అని ఎద్దేవా చేశారు. 40ఏళ్ల ఇండస్ట్రీ వాళ్ళు ఖమ్మంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకుండా చేద్దాం అనుకున్నారు కానీ అది జరగనీయకుండ నేను అడ్డం పడి దాన్ని నిలిపివేసి తెలంగాణ తల్లి సర్కిల్ ఏర్పాటు చేసాం. అన్నారు. జయశంకర్ సార్ విగ్రహం పెట్టి దంసలాపురం ఓవర్ బ్రిడ్జ్ ఆయన పేరు పెట్టాం ఆది మాకు ఉన్న నిబద్ధత అన్నారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే మీరు పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాల్ని గాంధీ భవనుకు పంపుతాము అన్నారు. తెలంగాణ ఉద్యమంలో దూమ్ దాం తో కళాకారులూ ఉద్యమాన్ని ఊర్రుతలుగించారని కితాబునిచ్చారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు లింగాల కమలరాజు, కూరాకుల నాగభూషణం, ఆర్ జే సి కృష్ణ, ఖమర్, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, నాయకులు ఉప్పల వెంకట్ రమణ, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, బత్తుల తిరుమలరావు, పగడాల నరేందర్, కృష్ణారావు, రాజ్ కుమార్, మేకల సుగుణరావు, లింగనబోయిన సతీష్, ధనలక్ష్మి మ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఏఎల్ఎం సుబ్బారావు

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 02;



అశ్వాపురం మండ్నల లోని మొండికుంట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని రామచంద్రాపురం, నెల్లిపాక ఫీడర్ లో పనిచేస్తున్న ఏఎల్ఎం సుబ్బారావు తన విధి నిర్వహణలో కనపరిచిన ఉత్తమ ప్రతిభకు, వినియోగదారులకు అందించిన ఉత్తమ సేవలకు గాను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణా ఎన్ పిడిసిఎల్ సీఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి ఐఎఎస్‌చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు తీసుకున్న సుబ్బారావును ఆ శాఖ అశ్వాపురం సబ్ ఇంజనీర్ మణిదీప్ ఎల్ఎం చేకూరి శ్రీనివాస్,బి చంద్రశేఖర్,ఎల్ ఐ సాదిక్ మియా,కమటం నాగరాజు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# తొలకరి పలకరింపుతో రైతుల్లో ఆనందం

పెనుబల్లి జూన్ 2 ప్రభాతవార్త :

తొలకరి పలకరింపుతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం వర్షంతో రైతాంగం మెట్ట దుక్కులను వరి రైతులు విత్తనాలు వెదజల్లేందుకు దుక్కులు సిద్ధం చేశారు. దుక్కులు సిద్ధం చేసి విత్తనాలు వెదజల్లేందుకు సిద్ధంగా ఉన్న రైతాంగానికి మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు మరింత సంతోషానిచ్చింది. పత్తి విత్తనాలు సైతం పెట్టే రైతాంగం దుక్కులను సిద్ధం చేసేందుకు మంగళవారం కురిసిన వర్షం రైతాంగానికి ఎంతో మేలు చేకూర్చింది. ఓ పక్కన వాతావరణ శాఖ ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉంటుందని అంచనాలు వేస్తున్న క్రమంలో ముందుగానే తొలకరి వర్షాలు రావడంతో రైతాంగం కొంత అయోమయానికి గురవుతున్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెనుబల్లి జూన్ 2 ప్రభాతవార్త :



దశాబ్దాల పోరాట ఫలితంగా పోరాడి సాధించి తెచ్చుకున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుబల్లిలో ఘనంగా నిర్వహించారు పెనుబల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అవతరణ దినోత్సవ వేడుకల్లో తహసీల్దారు వీరభద్ర నాయక్ జెండా ఆవిష్కరించి కార్యాలయ సిబ్బందికి మండల ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయం జరిగిన అవతరణ దినోత్సవ వేడుకలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ జాతీయ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వీ.ఎం బంజర్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ ఐ ఎన్. వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మందడపు. లీలావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల వైద్యాధికారి చింత. కిరణ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించి వైద్యశాల సిబ్బందికి గ్రామ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు

- ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

చంద్రుగొండ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద ఆ సంఘం అధ్యక్షులు గాదె లింగయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా అమరులకు నివాళులర్పించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేయడం జరిగిందన్నారు ఎంతోమంది విద్యార్థులు ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నారని. వారందరి త్యాగ



ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అమరులైన వారికి, అలాగే ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధుల లాగా స్వరాష్ట్ర సమరయోధులుగా గుర్తించి పెన్షన్లు ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఉపసర్పంచ్ బడికల శ్రావణ్ కుమార్, గుగులోతు కృష్ణ, గుగులోతు రామారావు, సుంకర రామారావు, ఎండి జాకీర్, శ్రీరామ్ రమేష్, ఆకుల శ్రీనివాస్, అంచ కృష్ణ, ఎస్కే ముస్తఫా, కుంచపు కన్నయ్య, పాలెపు వెంకటేశ్వర్లు, బానోతు సేవియా, జంపుల రాంబాబు, ఎస్కే అన్వర్, ఎండి నాబీద్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హెచ్142 యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాల్వంచ, జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) ఆధ్వర్యంలో మంగళవారం కేటీపీఎస్ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.వి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో విశేష సేవలందించిన పాల్వంచకు చెందిన జర్నలిస్ట్ చంద్ర నరసింహారావు, ఉద్యమకారుడు మంజూర్ అలీ, ఉద్యమకారిణి సింధు తపస్విలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం కే.వి. రామారావు మాట్లాడుతూ, తొలి తెలంగాణ ఉద్యమానికి పాల్వంచ గడ్డ శంఖారావం పూరించిందని పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో



కూడా పాల్వంచ ప్రాంతానికి చెందిన అనేక మంది ఉద్యమకారులు చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసచారి, డి. సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, డి. వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## పోటు కృష్ణమూర్తి విగ్రహం ఏర్పాటు చేయాలి: ఎస్.జె.కె. అహ్మద్

పాల్వంచ, జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ తొలి ఉద్యమకారుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత పోటు కృష్ణమూర్తి విగ్రహాన్ని పాల్వంచలో ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాల్వంచ పట్టణంలో పోటు కృష్ణమూర్తి సతీమణి పోటు లక్ష్మి ని అహ్మద్ సన్మానించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోటు కృష్ణమూర్తి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కేటీపీఎస్ ప్రాంగణంలో ఆంధ్ర పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా "గో బ్యాక్ ఆంధ్రా" నినాదంతో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన నాయకుడు పోటు కృష్ణమూర్తి అని పేర్కొన్నారు. 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో 14 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమానికి కొత్త ఊపిరి పోశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోటు కృష్ణమూర్తి చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ పాల్వంచలో



ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం తక్షణమే స్థలాన్ని కేటాయించి విగ్రహ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోటు కృష్ణమూర్తి పోషించిన కీలక పాత్రను అధికారికంగా గుర్తించి ఆయనకు తగిన గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, జారే బిక్షం, ఆళ్ల రాఘవ, ఎస్.ఏ. నయుం, రామినాయుడు, ఆసిఫ్, పోటు ప్రవీణ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

పాల్వంచ, జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ పట్టణంలోని 36వ డివిజన్ పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 36వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన పాల్వంచ ప్రాంతానికి ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యం ఉందని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఈ ప్రాంత ప్రజల పోరాట స్ఫూర్తి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు నిర్ణయం తీసుకున్న సోనియా గాంధీ పాత్ర తెలంగాణ ఆవిర్భావ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆమె అన్నారు. అలాగే కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి,



సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్, జిల్లా నాయకులు గుర్రం వెంకటరత్నం, పట్టా వీరకుమార్, వంశీ, పవన్, వీరమాచినేని నరేష్, అమిరుద్దీన్, నరసింహారావు, రజనీకాంత్, రాజారావు, కట్టా పుష్ప, స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో తెలంగాణ అవతరణ దినోత్స వ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ... నాడు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి సాధించిన తెలంగాణని మనం కాపాడుకుందాం అని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఎన్నో నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారని కావున విద్యార్థి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి గ్రంథాలయ పేరు ప్రతిష్టలను ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. నోటిఫికేషన్లు వెలువడుతున్న సందర్భంగా పాత కొత్త లైబ్రరీలను వినియోగించుకొని ఎక్కువమంది ఉద్యోగాలు సంపాదించుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు మణి మృదుల, విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్ష అభ్యర్థులు ఉపాధ్యాయులు పాఠకులు ఎక్కువ సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అడ్వకేట్ల రక్షణకు చట్టం అమలు హర్షణీయం..

- రాష్ట్ర ప్రభుత్వానికి ఫెడరేషన్ కృతజ్ఞతలు

కొత్తగూడెం లీగల్, జూన్ 2 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్, 2026 అమలుకు 02 జూన్ 2026 తేదీని అధికారికంగా ప్రకటించి, ఆ తేదీ నుండి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం పట్ల తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల తరఫున ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కొత్తగూడెం కోర్ట్ లో ఫెడరేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... న్యాయవాదుల గౌరవం, స్వాతంత్రం, భద్రతలను పరిరక్షి ంచేందుకు ఈ చట్టం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని, ఈ చట్ట సాధన కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయవాద సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఐక్యంగా పోరాడింది. వారి ఆకాంక్షలు నేడు సాకారమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల దీర్ఘకాలిక డిమాండ్‌ను సానుకూలంగా పరిగణించి, ఈ చారిత్రాత్మక చట్టం అమలుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికు ఫెడరేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. అలాగే ఈ చట్ట రూపకల్పన, ఆమోద ప్రక్రియలో విశేష కృషి చేసిన ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తోందని, శాసనసభలో బిల్లును ఆమోదింపజేయడంలో చురుకైన పాత్ర పోషించిన దేవరకద్ర శాసనసభ్యుడు, న్యాయవాది జి. మధుసూదన్ రెడ్డిని ఫెడరేషన్ ప్రత్యేకంగా అభినందిస్తోందని అన్నారు. వృత్తి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన న్యాయవాదులకు ఫెడరేషన్ ఘన నివాళులు అర్పిస్తోంది. వారి త్యాగాలు న్యాయవాదుల రక్షణ కోసం చట్టబద్ధమైన పరిరక్షణ అవసరాన్ని సమాజానికి చాటి చెప్పాయి. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతూ, న్యాయవాదుల హక్కులు, గౌరవం, భద్రతలను మరింత బలోపేతం చేస్తుందని ఫెడరేషన్ ఆశాభావం వ్యక్తం చేస్తోందని చెప్పారు.

# పాల్వంచ సొసైటీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ సొసైటీ కార్యాలయం ఎదుట పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సే ధ్యేయంగా పాలనా సాగిస్తున్నదన్నారు. 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీ, రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం, 5 లక్షల రూపాయల రైతు భీమా వంటి పథకాలు చేపట్టిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన రెడ్డి, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ లక్ష్మి మ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా ప్రజల ఆరాధ్య దైవం సోనియా గాంధీ

**- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ, ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి, ఇచ్చిన అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ యావత్ తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాల్వంచ అయ్యప్పనగర్ లోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో కొత్వాల జాతీయపతాకాన్ని ఎగురవేశారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రం ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రాంతం నుండి నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు తెలంగాణా ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని,



ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమతల్లి గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, కిన్నెరసాని ఉప సర్పంచ్ ఇంద్రజ, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, దంతేబోయిన నరేష్, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, నూకల సరిత, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఆచార్యులు, వాసుమల్ల సుందర్ రావు, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీనివాసరావు, వాళపల్లి రాంబాబు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, లక్ష్మణ్, షేక్ బాషా, కటుకూరి శేఖర్, బూసి శ్రీను, విక్రమ్, మల్లికార్జున్, శంకర్, బాబూ లాల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు

**- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణంలోని 4వ డివిజన్ (కేటీపీస్ కాలనీ), 7వ డివిజన్ (వనమా కాలనీ), 35వ డివిజన్ (సీతారాంపట్నం), 40వ డివిజన్ (రాం నగర్) ప్రాంతాల్లో సోమవారం రాత్రి ..కాంగ్రెస్ పార్టీ డివిజన్ సమావేశాలు..నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లకు ఉచిత విధ్యుత్, సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, ఆసరా పింఛన్లు, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు భీమా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ వంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని



అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు దున్నపోతుల మణి, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, నరహరి, కోండం వెంకన్న గౌడ్, మహీపతి రామలింగం, షేక్ దస్తగిరి, వై. వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల సుజాత, గుండు రవి కుమార్, పెండ్యాల శ్రీనివాసరావు, నరిగె సుజాత, వాళపల్లి రాంబాబు, కట్టా శ్రీలత, కాపర్తి వెంకటాచారి, నల్లమల్ల సత్యం, సుజిత్ కుమార్, మస్నా శ్రీనివాస్, చెరుకూరి పార్వతి, దొప్పలపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏల సమ్మె విరమణ

**- మంత్రి హామీతో ఉద్యమానికి తాత్కాలిక ముగింపు**

**పాల్వంచ,జూన్ 2,ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామీణ ఉపాధి సహాయకులు (వీవోఏలు) చేపట్టిన సమ్మెకు తాత్కాలికంగా ముగింపు పలికారు. వీవోఏల సమస్యలపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమణ నిర్ణయం తీసుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వీవోఏల ప్రతినిధులు సంబంధిత అధికారులకు సమ్మె విరమణ నోటీసును అందజేశారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో, మంత్రి వాటిపై చర్చించి సానుకూల హామీ ఇవ్వడం పట్ల వీవోఏలు హర్షం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సేవా నిబంధనల అమలు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును గమనిస్తూ, అవసరమైతే భవిష్యత్తులో మరోసారి ఉద్యమ కార్యాచరణ చేపడతామని వారు స్పష్టం చేశారు. సమ్మె విరమణతో గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన సేవలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వీవోఏల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**పాల్వంచ,జూన్ 2,ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో పాల్వంచలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమకారులు వారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం, అమరవీరుల పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బరగడి దేవదానం, శ్రీపాద సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, మంజూర్, రషీద్, శనగ రామచందర్ రావు, శివలెంక అశ్వినీ కుమార్, చంద్ర నర్సింహారావు, తోట శ్రీను, మసూద్, ఎన్‌డీటీ హుస్సేన్, నబీ సాహెబ్, శ్రీనివాసరెడ్డి, దండోర శ్రీను, ఉబ్బన శ్రీను, బొల్లం భాస్కర్, బుడగం నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, జలసూత్రం భాస్కర్ రావు, ఫారెస్ట్ శంకరన్న, ఇజ్జగాని రవిగౌడ్, నిమ్మల రాంబాబు, చెరుకు అశోక్, తాళ్లూరి సత్యనారాయణ, కుడికాల ఆంజనేయులు తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యమకారులు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబరాన్నంటిన సంబురాలు

**- ప్రకాశం స్టేడియంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు**

**- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

**కొత్తగూడెం, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ప్రకాశం స్టేడియంలో అంబరాన్నెంటేలా సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాని ఆవిష్కరించారు. ముందుగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుంచి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. 137 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకగా నిలిచిందని కేవలం బొగ్గు ఉత్పత్తి కే కాకుండా విద్యుత్ ఇతర రంగాల్లో కూడా ముందడుగు వేసిందని స్పష్టం చేశారు. అభివృద్ధి సాధిస్తూ ఆధునిక శక్తి సంస్థగా రూపాంతరం చెందుతుందని సింగరేణి సంస్థ ప్రస్తుతం 500 మెగావాట్ల సోలార్ విద్యుత్ 2047 నాటికి 25 గిగావాట్ల పునరుత్పాదక లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం సంస్థ దూర దృష్టికి నిదర్శనమని, ఇది సింగరేణి చరిత్రలో మరో ముఖ్యమైన ఘట్టం అని అన్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాల్లో కూడా సింగరేణిని విస్తరించడం ద్వారా జాతీయ స్థాయిలో మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సింగరేణి కళాశాలలో, పాఠశాలలకు చెందిన విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తిరుమలరావు, గుర్తింపు సంఘం నుండి రాజ్ కుమార్, ఐఎన్టియుసి నుండి త్యాగరాజన్, సీఎంఓఏఐ అధ్యక్షుడు లక్ష్మీ మపతి గౌడ్, జీఎం పర్సనల్ కవితా నాయుడు, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

